ANDHRA PRADESH EDITION | THURSDAY 25 MAY 2023 | CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

YUVA GALAM 400 రోజులు, 4000 కిలోమీటర్లు

# 1400 కిలోమీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

భారతదేశంలో 2 వ ఉత్తమ ఆంకాలజీ హాస్పిటల్ గా అవార్డు పొందినందుకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ, యాజమాన్యం, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు. పేదలకు ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్సలు అందించేందుకు బృందం చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# సామాజిక న్యాయం .. సంక్షేమం .. అభివృద్ధి



**మహానాడులో దిశానిర్దేశం చేయనున్న చంద్రబాబు**

**ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు కార్యక్రమాలతో ప్రజాచైతన్యం**

**' విద్యుత్ ' నిరసన కార్యక్రమాలకు విశేష స్పందన**

**ఎన్నికల వరకు నిరంతర పోరాటాలకు కార్యాచరణ**

**యువత, మహిళ, రైతు వర్గాలకు ప్రాధాన్యత**

నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం తర్వాత ఈనెలలో జరుగనున్న మహానాడు తెలుగుదేశం పార్టీకి కీలకం కానున్నది. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీకి జవసత్వాలు చేకూర్చే విధంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రధానంగా యువత, మహిళ, రైతు వర్గాలు పార్టీకి ఆయువుపట్టుగా వున్నందున ఆయా వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా భవిష్యత్ ప్రణాళికపై చంద్రబాబు కసరత్తు జరుపుతున్నారు. అదేసమయంలో సామాజిక సమతుల్యత కు పెద్దపీట వేయనున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వెన్నుదన్నుగా వుంటున్న బిసి వర్గాలకు ప్రాధాన్యత నిస్తూనే మిగిలిన కులాలకు దామాషా ప్రకారం కేటాయింపులు జరిపే విధంగా ప్రణాళిక సిద్ధం అవుతోంది. సామాజిక సమతుల్యత, పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం, అభివృద్ధి, సంక్షేమం అనే అంశాలు పార్టీ మూల సిద్ధాంతంలో నే ఇమిడి ఉన్నాయి. వీటిని విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన అవసరం వున్నదని భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం అమలవుతున్న ఎన్నో సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకున్నవే. అవే పథకాలు ప్రస్తుతం పేర్లు మార్చుకొని వివిధ రూపాలలో అమలవుతున్నాయి. టిడిపి హయాంలో

IV లో

## నాలుగేళ్ల పాలనలో రైతు లేని రాజ్యంగా మార్చేశారు!

### ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్



**వ్యవసాయ మంత్రి ఎక్కడున్నారో కనబడుట లేదు**

**నిర్వాసితులను దారుణంగా మోసం చేసిన జగన్**

**అధికారంలోకి రాగానే గండికోట నిర్వాసితులకు పరిహారం**

ఎన్నికల ముందు జగన్ రైతు రాజ్యం తెస్తానని చెప్పాడు. 108 రోజులుగా సీమలో పాదయాత్ర చేస్తున్నా..కానీ ఇక్కడ రైతులేని రాజ్యంగా కనిపిస్తోందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లిలో గండికోట, రాజోలు రిజర్వాయర్ల ముంపు బాధితులు, రైతులతో లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోతున్నామని ఇక్కడి రైతుల చెబితే... కాదు రైతుల తప్పిదాలతోనే వాళ్లు నష్టపోతున్నారని ఎంపీ రిపోర్టులు తయారు

III లో

## యువగళం పాదయాత్రలో మరో మజిలీ

- నెమళ్ళదిన్నె వద్ద 1400 కిలోమీటర్లు పూర్తి
- గండికోట నిర్వాసితుల ఉపాధికి హామీ



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర బుధవారం

2 లో

## భారీ స్కాం కు తెరలేపిన జగన్‌రెడ్డి: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సంపాదకీయం పేజీలో..




అట్లాగైతే మన జగనన్నకు 'అవినీతి రత్న' ఇవ్వాలి అని మనమూ డిమాండ్ చేద్దాం బ్రో!







రాజమహేంద్రవరంలో మే 27 తారీఖున జరగబోయే "మహానాడు -2023" ప్రతినిధుల సభ ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ బృందం

# 1400 కి.మీ.లకు చేరిన యువగళం పాదయాత్ర

● జమ్మలమడుగులో ఉత్సాహంగా సాగిన యువగళం

● దారిపొడవునా యువనేత ఎదుట సమస్యల వెల్లువ

రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించేందుకు యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉత్సాహంగా సాగుతోంది. 109వరోజు యువగళం పాదయాత్ర జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లి నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా మహిళలు, యువకులు, వృద్ధులు యువనేతకు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర ప్రారంభానికి



ముందు గండికోట, రాజోలి గండికోట ప్రాజెక్టుల నిర్వాసితులు, రైతులతో యువనేత లోకేష్ సమావేశమై వారి కష్టాలు తెలుసుకున్నారు. పెద్దముడియం మండలం నెమళ్లదిన్నె వద్ద యువగళం పాదయాత్ర 1400 కి.మీ. మజిలీని చేరుకుంది. ఈ సందర్భంగా గండికోట నిర్వాసితులకు ఉపాధి కల్పించే చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు లోకేష్ శిలాఫలకం ఆవిష్కరించారు.



అధికారంలోకి వచ్చాక పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఇక్కడి రైతులు, యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. అనంతరం జంగాలపల్లె, జె.కొత్తపల్లి, ఉప్పలూరు, నెమళ్లదిన్నె మీదు ఎన్.కొత్తపల్లి శివారు విడిది కేంద్రానికి చేరుకొంది. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, రాజోలి రిజర్వాయర్ నిర్వాసితులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు.



**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లు నిలిపేశారు

-మునీంద్ర బాబు, పెద్దముడియం.

2018లో నాకు ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇల్లు మంజూరు అయింది. బేస్మెంట్ బిల్లు కూడా రూ.19,300 వచ్చింది. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నా ఇంటి బిల్లులు నిలిపేశారు. సచివాలయంలోకి వెళ్లి నా ఇంటి బిల్లులు మంజూరు చేయాలని అడిగా. నువ్వు గత ఎన్నికల్లో టిడిపికి ఓటేశావు నీకు ఇంటి బిల్లులు రావు అని







చెప్పారు. కులం చూడం, మతం చూడమని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి వచ్చాక.. దూదేకుల వాళ్లం.. మేము ఏమీ చేయలేమని మాలాంటి బలహీన వర్గాలకు చెందిన వారి బిల్లులు ఆపేశారు. రూ.4 లక్షలు అప్పు చేసి కొదవ ఇంటిని పూర్తి చేసుకున్నా.

నీళ్లు లేనిచోట ఇళ్లపట్టాలిచ్చారు!

-సురేష్, జంగాలపల్లె



మా గ్రామంలో వైసీపీ ప్రభుత్వం కేవలం 13మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఊరికి సుమారు కిలో మీటరు దూరంలో స్థలాలు ఉన్నాయి. అక్కడ ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఇల్లు కట్టాలన్న అక్కడ నీరు, కరెంటు లేవు. అధికారులు, నాయకులు ఇల్లు



కట్టాలని ఒత్తిడి చేశారు. కట్టకపోతే పట్టాలు తిరిగి ఇచ్చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే చాలీ, చాలని డబ్బులు సరిపోక, మౌలిక వసతులు లేక పట్టాలు అధికారులకు తిరిగి ఇచ్చేశాం. మా గ్రామంలో ఈ ప్రభుత్వంలో ఒక్క రోడ్డు వేయలేదు. గతంలో వేసిన రోడ్లు అన్నీ పాడైపోయాయి. సరిపడా నీళ్లు రావు. తాగడానికి బిందెడు నీళ్లు రూ.5 పెట్టి కొనుక్కోవాల్సివాస్తోంది. డ్రైనేజిలు లేవు.

రైతులకు రేషన్ కార్డు తీసేస్తారా?

రమణారెడ్డి, రైతు, జంగాలపల్లె.



నాకున్న 20 ఎకరాల్లో శనగ పంట సాగు చేశాను. రూ.10 లక్షలు పెట్టుబడి అయింది. కనీసం కూలి ఖర్చులు, పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. నాలుగేళ్లుగా నాకు ఒకసారి కూడా పంటబీమా అందలేదు. కానీ 20 ఎకరాలు పొలం ఉన్నదాని రేషన్ కార్డు తీసేశారు. నాకు మొదటి నుంచి రేషన్ కార్డు ఉంది. 20 ఎకరాలు ఉన్నదని రేషన్ కార్డు తీశారు..మరి నష్టం వచ్చినందుకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వట్లేదు.? నాలుగేళ్లుగా నష్టాలే తప్ప లాభమే రావడం లేదు. కనీసం నాకు రైతు భరోసా కూడా ఇవ్వలేదు.

11లో







# 1400 కి.మీ.లకు చేరిన యువగళం పాదయాత్ర

(1 వ పేజి తరువాయి)



**యువనేతను కలిసిన జంగాలపల్లె గ్రామస్తులు**

జమ్మలమడుగు నియోజకవర్గం జంగాలపల్లె గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కేసీ కెనాల్ చివరి ఆయకట్టుకు వరదలు, మిగులు జలాలు వచ్చినప్పుడు మా పొలాల్లో వ్యవసాయానికి ఇబ్బందిగా ఉంది. మా పొలాలు చివరి ఆయకట్టు కావడంతో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. బోర్లు పడడం లేదు. మాకు కుందూ నది నుండి 2కిలోమీటర్ల పైపులైన్ వేసి ఎత్తిపోతల పథకం ద్వారా ప్రధాన కాలువలో నీరు వదిలితే సిమెంట్ లైనింగ్ ద్వారా మా పొలాలకు నీళ్లు వస్తాయి. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తులకు శ్మశానవాటికలు ఏర్పాటుచేయాలి. మా పొలాలకు వెళ్లడానికి మెటల్ రోడ్లు నిర్మించాలి. గ్రామంలో నీటి వసతి 40శాతం మాత్రమే ఉంది. పూర్తిస్థాయిలో నీరు అందించాలి. జంగాలపల్లె నుండి పెద్దముడియం మండల రోడ్డు 20 సంవత్సరాల క్రితం నిర్మించారు. పాడైపోతే కొత్తరోడ్డు వేయడం లేదు. ఎస్సీ కాలనీ, మైనారిటీ కాలనీల్లో సీసీరోడ్లు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని నిర్మించాలి.



**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా పడకేసింది. టీడీపీ హయాంలో రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులపై 11వేలకోట్లు ఖర్చుచేస్తే, జగన్ అధికారంలోకి వచ్చాక పదోవంతు కూడా ఖర్చుచేయలేదు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకపోగా రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను సైతం పరిష్కరించలేకపోతున్నారు. జంగాలపల్లె రైతులకు కుందూనది ద్వారా సాగునీటి అందించేందుకు చర్యలు తీసుకుంటాం. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి, తాగునీటి సమస్యకు శాశ్వతక పరిష్కారం చూపుతాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, శ్మశానవాటికలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

**లోకేష్ ను కలిసిన జె.కొట్టాలపల్లి గ్రామస్తులు**



జమ్మలమడుగు నియోజకవర్గం జె.కొట్టాలపల్లి గ్రామ ముస్లింలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలోని హిందువులకు శ్మశానవాటిక లేదు. స్థలం కేటాయించాలి. మైనారిటీల ఖబరస్థాన్ కు ప్రహరీగోడ నిర్మించాలి. జె కొట్టాలపల్లె, జంగాలపల్లె గ్రామాల మైనారిటీలకు షాదీఖానా నిర్మించాలి. కుందూనది నుండి వేసిన పైపులైన్ పాడైపోయింది. కొత్త పైపులైన్ నిర్మించాలి. కేసీ కెనాల ప్రధాన కాలువకు అనుసంధానంగా పంట కాలువలు ఏర్పాటు చేయాలి. మా గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలి. నేలంపాడు నుండి గొట్లూరు రోడ్డు ఎత్తుగా నిర్మించడం వల్ల జె.కొట్టాలపల్లెలోని పొలాలు 1,500 ఎకరాలు నీటితో నిండిపోతున్నాయి. పంటలు వేసుకోవడానికి ఇబ్బందిగా ఉంది. ఈ ముంపుకు గురయ్యే పొలాలకు కిలోమీటరు దూరంలో వక్కిలేరు ఉంది. దానిలోకి ముంపు నీళ్లు మళ్లించే ఏర్పాటు చేయాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక శ్మశానాలను సైతం వైసిపినేతలు వదిలిపెట్టడం లేదు. మైనారిటీల ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది, ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలకు తెగబడుతున్నారు. గ్రామీణాభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాం. 30లక్షల ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేశాం. టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చాక మైనారిటీలకు షాదీఖానా, ఖబరస్తాన్ ప్రహరీగో నిర్మిస్తాం. వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం. వక్కిలేరులోకి ముంపునీటిని మళ్లించి రైతుల సమస్యను పరిష్కరిస్తాం.

**యువనేతను కలిసిన ఉప్పలూరు,నెమళ్లదిన్నె రైతులు**

జమ్మలమడుగు నియోజకవర్గం ఉప్పలూరు, నెమళ్లదిన్నె రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంతో పాటు బలపనగూడూరు, గరిశెలూరు, నెమళ్లదిన్నె, చిన్నముడియం గ్రామాలు రాజోలు డ్యామ్ ముంపుకు గురవుతున్నాయి. డ్యామ్ ను 2.95 టీఎంసిల సామర్థ్యంతో నిర్మించి, మాకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలి. చంద్రబాబు మా ప్రాంతానికి వచ్చినప్పుడు మాకు న్యాయం చేస్తామని చెప్పారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు, మా భూములకు తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేయాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్మోహన్ రెడ్డికి దోచుకోవడం, దాచుకోవడం తప్ప రైతుల కష్టాలు పట్టడం లేదు. ముంపు బాధితులకు పరిహారం అందించలేని దద్దమ్మ ప్రభుత్వం ప్రాజెక్టులను కడుతుందా? టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2.95 టీఎంసి సామర్థ్యంతో రాజోలు ప్రాజెక్టు నిర్మించి, నిర్వాసితులకు పరిహారం అందిస్తాం. రైతుల జీవనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందజేస్తాం.

**యువనేతను కలిసిన ఎన్.కొత్తపల్లి గ్రామస్తులు**

జమ్మలమడుగు నియోజకవర్గం ఎన్.కొత్తపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో తాగునీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బంది పడుతున్నాం. కుందూనది నుండి తాగునీరు అందించి మా సమస్య పరిష్కరించాలి. గత పాలనలో నిర్మించిన రోడ్లు తప్ప వైసిపి ప్రభుత్వం వచ్చాక కొత్త రోడ్లు వేయలేదు. మైనారిటీ శ్మశానవాటికను వైసీపీ నాయకులు ఆక్రమించారు. కబ్జానుండి కాపాడి కాంపౌండ్ వాల్ నిర్మించాలి. మా గ్రామంలోని పొలాలకు పుంత రోడ్డు నిర్మించాలి. గ్రామంలోని కుంట, కోనేరు ఆక్రమణలకు గురవుతున్నాయి. ప్రహరీగోడ నిర్మించి పరిరక్షించాలి. హిందూ శ్మశానవాటికకు బోరు, ప్రహరీ ఏర్పాటు చేయాలి. మైనారిటీలకు మసీదు, ఈద్గా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

రాయలసీమ బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి సొంత జిల్లా ప్రజలకు గుక్కెడు నీళ్లవ్వకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రంలో కబ్జాలకు కాదేది అనర్హం అన్న చందంగా పాలన సాగుతోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేసి, శాశ్వత పరిష్కారం చూపుతాం. కుంట, శ్మశాన వాటికలకు ప్రహరీగోడ నిర్మించి ఆక్రమణల బారినుంచి పరిరక్షిస్తాం. గ్రామాల నుంచి పొలాలకు వెళ్లే పుంతరోడ్ల నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం.



# నాలుగేళ్ల పాలనలో రైతు లేని రాజ్యంగా మార్చేశారు!

(మొదటి పేజీ తరువాయి)

చేయించారు. మోటార్లకు మీటర్లు పెట్టి రాయలసీమ రైతులకు జగన్ ఉరితాడు బిగించబోతున్నాడు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడోస్థానం. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. డ్రిప్ కు సబ్సిడీ ఎత్తేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం కూడా అందించడం లేదు.

**నిర్వాసితులను మోసగించిన జగన్!**

పోలవరం, గండికోట, రాజోలి ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం అందించడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తియ్యని మాటలు చెప్పి మోసం చేశాడు. రైతులకు కనీసం ఇప్పుడు ట్రాన్స్ ఫార్మర్లు కూడా ఇవ్వడంలేదు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన కల్పిస్తాం. 2014లో ఒక్క ఎమ్మెల్యేనే కడప జిల్లాలో టీడీపీని గెలిపించారు. అయినా రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాము. పులివెందులకు నీళ్లు కూడా అందించాము. 2019లో అన్ని స్థానాల్లో వైసీపీని గెలిపించారు. మీ జీవితాలు ఏమైనా మారాయా? సీఎం సొంత జిల్లాలో పనులు కావడం లేదంటే ఆలోచించండి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సజ్జలదిన్నె నుండి సంకేపల్లి బ్రిడ్జి పూర్తి చేస్తాం.

**గండికోట నిర్వాసితుల సమస్య గాలికొదిలేశారు!**

2020లో జగన్ ఇక్కడికి వచ్చి గండికోటలో 26 టీఎంసీల సామర్థ్యం పెట్టడం తన నా అదృష్టం అని జగన్ అన్నారు. బాధితులకు న్యాయం చేస్తానని కూడా హామీ ఇచ్చారు. రూ.200 కోట్లు ఖర్చు చేస్తే మీ సమస్యలు తీరుతాయి. రూ.665 కోట్లతో నాడు చంద్రబాబు మీకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించడానికి నిధులు కేటాయించారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాత్రికి రాత్రి పోలీసులను పెట్టి మిమ్మల్ని ఖాళీ చేయించారు. సీఎం సొంత జిల్లాలోనే రైతులకు న్యాయం చేయకపోతే రాష్ట్రంలోని రైతులకు ఏం న్యాయం చేస్తాడు? టీడీపీ అధికారంలోకి వచ్చాక న్యాయబద్ధమైన పరిహారం మేము అందిస్తాం. ముంపు కాలనీల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేస్తాం. గండికోట నిర్వాసితులకు చిన్నతరహా పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తాం. పాడి రైతులకు గతంలో సబ్సిడీలు ఉండేవి..కానీ ఇప్పుడు దాన్ని ఈ ప్రభుత్వం కూల్చేసింది. టీడీపీ వచ్చాక పాడి రైతులను ప్రోత్సహిస్తాం.

**ఇన్ పుట్ సబ్సిడీ ఎత్తేశారు!**

ఈ ప్రభుత్వం వచ్చాక ఇన్ పుట్ సబ్సిడీ రద్దు చేసింది. పెట్రోల్, డీజల్ ధరలు పెరగడంతో ఎరువులు, విత్తనాల ధరలు పెరిగాయి. పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు రావడం లేదు. జగన్ కు మతిమరుపు ఎక్కువ. పొద్దున చెప్పింది..సాయంత్రానికి గుర్తు ఉండదు. సీఎం ఒక సభా వేదికగా హామీ ఇస్తే దాన్ని నిలబెట్టుకోవాలి. శనగకు రూ.4,800 మద్ధతు ధరతో గతంలో మేము మద్ధతు ధర అందిచాము. రాయలసీమ నుండి వెళ్లేలోపు సీమకు ఏం చేయబోతున్నామో వెల్లడిస్తాం. సీమలో మామిడి, టమోటాకు ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. గతంలో రూ.70 వేలు ఉన్న రైతు తలసరి అప్పు వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.2.50లక్షలకు పెరిగింది.

**రాజోలి రిజర్వాయర్ సామర్థ్యంపై పూటకోమాట**

రాజోలి ప్రాజెక్టు సామర్థ్యం గతంలో 2.9 టీఎంసీలు అని ఇప్పుడు 1.6 టీఎంసీలు అని జగన్ అంటున్నారు. పూటకో మాట మాట్లాడటం వల్ల రైతులు ఇబ్బంది పడతారు. ముంపు వాసులకు పరిహారం రూ.20 లక్షలు ఇవ్వాలన్న దానిపై పార్టీ అధిష్టానంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. టీడీపీ హయాంలో చేతినిండా పని





ఉండేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక రైతుల నుండి వెయ్యి ట్రాక్టర్లు ఫైనాన్స్ వాళ్లు తీసుకెళ్లారు. గతంలో మీకు ఇచ్చిన సబ్సిడీలు మళ్లీ అమలు చేస్తాం. పెద్దాపురంలో లిఫ్ట్ ఇరిగేషన్ పై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. పూర్తి సమాచారం తెలుసుకుని దీనిపై హామీ ఇస్తా. వ్యవసాయ శాఖ మంత్రి కోర్టులో దొంగతనం చేసి సీబీఐ చుట్టూ తిరుగుతున్నారు. మంత్రి ఏనాడైనా రైతుల వద్దకు వచ్చారా? వ్యవసాయ శాఖ మంత్రి కనబడటం లేదని బోర్డు పెట్టాలి.

**అధికారంలోకి వచ్చాక పరిహారం అందజేస్తాం**

మామిడి, చీని, దానిమ్మ వంటి హార్టి కల్చర్ పంటలను ప్రోత్సహించాలి. ఉపాధిహామీని గతంలో హార్టి కల్చర్ కు అనుసంధానం చేసే సమయంలో ప్రభుత్వం మారిపోయింది. కొత్త రకాల మామిడి తీసుకురావాలి. మామిడి పరిశోధనాకేంద్రం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గండికోట ప్రాజెక్టు నిర్వాసితుల్లో పరిహారం రాని వాళ్లకు పరిహారం అందిస్తాం. ప్రభుత్వం వచ్చాక పల్లెలను పట్టించుకోవడం లేదు. పంచాయతీలను నిర్వీర్యం చేశారు. టీడీపీ హయంలో వేసిన రోడ్లు, బ్రిడ్జిలే ఇంకా ఉన్నాయి. బుక్కపట్నంను పంచాయతీగా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం.

**ముఖాముఖి సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

ఈశ్వర్, కొండాపురం గ్రామం : పెన్నానదికి ఎడమవైపున మా గ్రామం ఉంది. సజ్జలదిన్నె నుండి సంకేపల్లి బ్రిడ్జికి టీడీపీ ప్రభుత్వం రూ.34 కోట్లు కేటాయించి 30 శాతం పనులు కూడా పూర్తి చేసింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టడంలేదు. మీ ప్రభుత్వం వచ్చాక బ్రిడ్జి నిర్మించండి.

ఉన్నత రామ్ ప్రసాద్ రెడ్డి, తాళ్లపొద్దుటూరు : గండికోట ప్రాజెక్టు కింద మా భూములు ముంపునకు గురయ్యాయి. జగన్ మాటలు నమ్మి మేము మోసపోయాం. రూ.10 లక్షల పరిహారం ఇస్తానని చెప్పి రూ.7 లక్షలు ఇచ్చారు. అవి కూడా అందరికీ సరిగా రాలేదు.

పునరావాసకాలనీల్లో మౌలిక వసతులు మా కాలనీల్లో చేస్తామని చెప్పారు..కానీ ఏమీ చేయలేదు. కనీసం హై స్కూల్ కు కాంపౌండ్ కూడా నిర్మించలేదు. మా గ్రామంలో వెయ్యి కుటుంబాలు ఉన్నయి..జీవనాధారానికి పనులు కూడా లేవు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధితో పాటు, మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. తాగునీటికి తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నాం. మా గ్రామానికి చెందిన రైతుల మోటార్లు కూడా నీళ్లలో పోయాయి. మోటార్లు తెచ్చుకునేందుకు కూడా సమయం ఇవ్వలేదు. నీటి సామర్థ్యం 12 టీఎంసీలు పెడితే మా మోటార్లు కూడా తెచ్చుకోవడానికి కుదురుతుంది.



కె.పుల్లారెడ్డి, పెద్దపసుపుల : మా ప్రాంతంలో శనగ ఎక్కువగా పండిస్తారు. రూ.6,500 మద్ధతు ధరతో శనగను కొనుగోలు చేస్తామని జగన్ గతంలో హామీ ఇచ్చారు. తక్కువ రేటుకు అమ్ముకోలేక రైతులు మూడేళ్లుగా శనగ పంటను గోడౌన్లలో దాచుకున్నారు. చాలామంది రైతులు అప్పులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు.

పురుషోత్తంరెడ్డి, రాజోలి బాధితుడు : రాజోలి ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.12.50 లక్షలు ఇస్తామని ఏడాది క్రితం జగన్ చెప్పారు. ప్రాజెక్టు కింద మొత్తం 9 ఎకరాలు పోగా..అందులో 2 ఎకరాలు బంజరు భూమి ఉంది. రైతులకు చెందిన 7 వేల ఎకరాలు రాజోలిలో ముంపుకు గురవుతోంది. ఇందులో 4 వేల ఎకరాలు ఇప్పటికే తీసుకున్నారు. రూ.300కోట్లు విడుదల అయ్యాయని గత వారం నుండి మాకు మాటలు చెప్తున్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బుల్లేవని ప్రాజెక్టు ఎత్తును 1.6 టిఎంసిలక పరిమితంచేసి, ఎత్తు తగ్గిస్తామని చెబుతున్నారు. రైతులను కూడా కలెక్టర్ కార్యాలయం వద్ద పరిహారం కోసం ఆందోళన చేస్తే ఎమ్మెల్యే అనుచరులు వచ్చి కొట్టారు. మాకు రూ.20లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి.

జగదీశ్వరరెడ్డి, పెద్దపసుపుల : నాకు 12 ఎకరాల భూమి ఉంది. గతంలో వరుసగా వర్షాలు రావడం వల్ల శనగ విత్తనాలు రెండు సార్లు నాటాను. టీడీపీ హయాంలో శనగ విత్తనాలు సబ్సిడీలో వచ్చేవి. పండిన పంట నష్టపోయినా పసల్ బీమా యోజనతో బీమా వచ్చేది..కానీ మూడేళ్లుగా మాకు బీమా సొమ్మ రావడం లేదు.

ఆదినారాయణరెడ్డి, పెద్దాపురం గ్రామం : గండికోట ప్రాజెక్టు పరిహారంలో అందరికీ న్యాయం జరగడం లేదు. సర్వేలో మా పేర్లు లేవని పరిహారం ఇవ్వలేదు. వేల ఎకరాల సారవంతమైన భూమి ముంపునకు గురైంది. మెట్టభూమి మా ప్రాంతంలో ఎక్కువగా ఉంది..ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి నీళ్లు అందిస్తే వ్యవసాయం చేసుకుంటారు. పొలాలు ముంపులో పోవడం వల్ల పిల్లల్ని మంచి చదవులు కూడా చదివించుకోలేకపోతున్నాం.

అరుణ్ కుమార్ రెడ్డి, కొట్టాలపల్లి : గండికోట కింద మా ప్రాంతంలో మా గ్రామంలోని 75 శాత భూమి పోయింది. నిట్టూరు, గంగాదేవిపల్లె లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ముందుకు సాగడం లేదు. మీ ప్రభుత్వం వచ్చాక వీటిని పూర్తి చేయాలి. చీని, మామిడి మా ప్రాంతంలో ఎక్కువగా పండుతాయి. టన్ను బత్తాయికి 250 కేజీల జాక్ పాట్ తీస్తున్నారు. దాన్ని రద్దు చేయాలి. గత ఏడాది చిత్రావతి నదిలో 3 కరెంట్ పోల్ లు పడిపోయాయి. దీనికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. వాటిని ఏర్పాటు చేయడంలోనూ ఈ ప్రభుత్వం దృష్టిపెట్టలేదు.

ఈశ్వర్ రెడ్డి, కొండాపురం : గండికోట ప్రాజెక్టుకు 2006లో మొదటి ఫేజ్ కింద 14 గ్రామాలు తీసుకున్నారు. 2011లో సెకెండ్ ఫేజ్ కింద 8 గ్రామాలు తీసుకున్నారు. మొదటి ఫేజ్ లో భూములు కోల్పోయిన వారికి రూ.70 వేలు ఇచ్చారు. నీటి పారుదల ఉన్న వాటికి రూ.1.75 వేలు ఇచ్చారు. కానీ ఇప్పుడు గతంలో ఇచ్చిన భూములకు రూ.10 లక్షల దాకా ఇస్తారని చెప్తున్నారు. మొదటి ఫేజ్ లో ఇచ్చిన వాళ్లు బాగా నష్టపోయారు. మా భూములకు పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇంకా చాలా మందికి రాలేదు.

చైతన్యరథం

# సామాజిక న్యాయం .. సంక్షేమం .. అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలైన తీరు, ప్రస్తుత సంక్షేమ పథకాలు కేవలం ప్రచారానికే పరిమితం అవుతూ పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి ప్రజానీకాన్ని మోసగిస్తున్న వైనం ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజాజీవనం నరకప్రాయమైంది. ఒక వైపు ఆదాయాలు తగ్గటం, మరోవైపు వ్యయం రెట్టింపు కావటంతో బతుకు భారమైంది. పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులు, వంట గ్యాస్, విద్యుత్, బస్, చార్జీలు అన్నీ అనూహ్యంగా పెరిగిపోయాయి. పలు పరిశ్రమలు మూతపడటం, కొత్తవి రాకపోవటం, ప్రభుత్వ పరంగా షెడ్యూల్ ప్రకారం నియామకాలు జరుగక పోవటం తదితర కారణాల వల్ల ఉపాధిరంగం కుదేలైపోయింది. ఫలితంగా నిరుద్యోగుల్లో అసహనం పెరిగిపోతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిపోయి జీవన ప్రమాణాలు క్షీణించాయి. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేకత విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయటంలో టిడిపి సఫలీకృతం అయింది. ఫలితంగా ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలలో ఆ ప్రభావం ప్రస్ఫుటం అయింది. ఇదే రీతిలో ప్రభుత్వ వ్యతిరేక చర్యలపై నిరంతరం ఉద్యమాలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు విద్యుత్ చార్జీలు 7 సార్లు పెరిగాయి. దీనికి తోడు విద్యుత్ కోతలు శృతిమించాయి. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఈ నిరసన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. రాజకీయాలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇదే తరహా చైతన్యం ఎన్నికల వరకు కొనసాగించేలా వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. అందుకు సంబంధించి చంద్రబాబు ఒక స్పష్టమైన కార్యాచరణను పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# శరవేగంగా మహానాడు ఏర్పాట్లు

















# ఏపిలో అధోగతిపాలన..అన్ని రంగాల్లో వైఫల్యాలే!

**ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు**

2019 లో ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తయింది. అభివృద్ధి పథంలో పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాల వలన అంధకార ఆంధ్ర ప్రదేశ్‌గా మారిపోయింది. విభిన్న రంగాల్లో రాష్ట్రం వైఫల్యాలను చవిచూస్తుంది. ఒక్కొక్క రంగాన్ని పరిశీలిద్దాం. వ్యవసాయం రైతులకు వరి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందివడంలో విఫలమైంది. దీనివల్ల తక్కువ ధరలకే మార్కెట్ లో అమ్ముకోవలసిన పరిస్థితి దాపురించింది. పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోగా, ఎరువులు, విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించి రైతుల నెత్తిన మోయలేనంతగా భారాన్ని మోపారు. సకాలంలో విత్తనాలను అందించకపోవడం, నకిలీ విత్తనాల మూలంగా రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంటల భీమా పొంద లేక రైతులు నిస్సహాయపరిస్థితి లో వున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పైసా రుణం ఇవ్వకుండా బ్యాంకులకు దూరం చేశారు. పంట రుణాలు చేతికందక అధిక వడ్డీలకు రైతులు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ సాగు, తాగు నీరుకు మూలాధారమైన పోలవరం ప్రాజెక్టు మధ్యలోనే నిలిచిపోయింది. పరిశ్రమలు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేదు. కియా కార్ల పరిశ్రమ విస్తరించుదామని భావించినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వ విధానాలు, వేధింపుల మూలంగా అనుభంద సంస్థలను ఏర్పాటు చేయడంలో వెనుకడుగు వేసింది. అమర్ రాజా వంటి సంస్థలు ఈ ప్రభుత్వ చర్యల వల్ల తెలంగాణా రాష్ట్రానికి తరలిపోయి అక్కడ కార్యకలాపాలను ప్రారంభించాయి. భవన నిర్మాణ రంగం వైకాపా ప్రభుత్వ విధానాల మూలంగా భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలయిపోయింది. ఉచితంగా లభించే ఇసుక ధరలు ఆకాశాన్నంటాయి. అనధికారిక అనుమతులతో, అక్రమ తవ్వకాలతో ఇసుక దందా పెరిగిపోయి వైకాపా నాయకులు డబ్బులు సంపాదిస్తున్నారు. పోర్టులు, విమానాశ్రయాలు విశాఖలో విమానశ్రయం వుండగా భోగాపురం విమానాశ్రయం ఎందుకు అని గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. భోగాపురం విమాశ్రయ నిర్మాణానికి గాను చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు శంకుస్థాపన చేయగా ..మరలా ఇటీవల రెండోసారి జగన్మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయడం హాస్యాస్పదంగా వుంది. ఇదేమాదిరి మచిలీపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు రెండో మారు శంఖుస్థాపన చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. కొత్త పరిశ్రమలు ఏమీ తీసుకురాలేకపోయినా ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా పరిశ్రమలు తెస్తున్నామని నమ్మబలకడం ఈ ప్రభుత్వానికి రివాజుగా మారింది. విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు వంటి సంస్థల ప్రైవేటీకరణను ఆపడంలో వైకాప ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందింది. నిరుద్యోగులు వైకా పా ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు ఘోరంగా మోసపోయారు. రాష్ట్రంలో నిరుద్యోగుల్లో ప్రభుత్వంపై ఎంత అసంతృప్తితో వున్నారంటే ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లోని పట్టభద్రులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేసి అధికార పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారు. అయినా సరే ప్రభుత్వం నిరుద్యోగుల అసంతృప్తిని, ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోలేదు. సరికదా ఈ ఓటర్లు మా ఓటర్లు కాదుట వేరే గ్రహం నుంచి వచ్చారు అన్నట్టుగా అసందర్భ వ్యాఖ్యానాలు చేసింది. సెంటర్ ఫర్ మోనోటరింగ్ ఇండియన్ ఎకానమీ గణాంకాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లోని నిరుద్యోగుల్లో 73 శాతం మంది పట్టభద్రుల్లోనే వున్నట్టు వెల్లడైందంటే పరిస్థితి ఎంత ఘోరంగా వుందో అర్థం చేసుకోవచ్చు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో వున్నపుడు 2 లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నాలుగేళ్లలో ఒక జాబ్ కాలండర్ ను అమలు చేయడంలో కాని, డిఎస్సీ, గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేదు. జూనియర్ లెక్చరర్ల, ఎ.ఇ. వంటి పోస్టులు ఎన్నో ఖాళీగా వున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా నిరుద్యోగుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొనివుంది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు సాదారణంగా తమ జీతాలను పెంచమని, పి.ఆర్.సి. అమలు చేయమని డిమాండ్ చేస్తారు. కానీ ఈ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రతీ నెల ఒకటో తేదీన జీతాలు ఇమ్మని కోరే పరిస్థితిలోకి నేట్టేయబడ్డం విచారకరం. తాము అధికారంలోకి వస్తే సి.పి.ఎస్. ను వారం రోజుల్లో రద్దు చేస్తామని చెప్పారు. నాలుగేళ్ళు అయినా ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సి.పి.ఎస్. ను రద్దు చేశారు. లక్షా 20 వేల సచివాలయ ఉద్యోగాలు ఇచ్చామని ఘనంగా చెబుతున్నారు. కానీ ఈ ఉద్యోగులకు ఇప్పటికీ స్పష్టమైన జాబ్ కార్డ్ లేకపోవడం విచారకరం. సరికదా వారిపై నియంత్రణ అధికమైపోయింది. వైకాపా నేతలు వారిని కార్యకర్తల మాదిరి వినియోగిస్తూ వారి ఆత్మాభిమానాన్ని దెబ్బ తీస్తున్నారు. వారి అర్హతలకు తగిన స్థాయిలో జీతాలు ఇవ్వడంలేదు. దీంతో గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని వుంది. మద్య నిషేధం మేము అధికారంలోకి వస్తే దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని అని హామీ ఇచ్చి నవరత్నాలలో పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలలో పూర్తిగా మద్య నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. తీరా ఈ విషయాన్ని పక్కన పెట్టి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. గతంలో లేని బ్రాండులను తీసుకొచ్చి నాణ్యత లేని మద్యాన్ని విక్రయిస్తూఅరికట్టం ప్రజల ఆరోగ్యాన్ని, సంపదను కొల్లగొడుతూ ..ఈ ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. మరో పక్క నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాల తయారీ, వినియోగం, రవాణా యధేచ్ఛగా సాగుతోంది. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. అవగాహన లేని పరిపాలన వైకాపా ప్రభుత్వం అవగాహన లేని పరిపాలనతో ఆంధ్ర ప్రదేశ్ కు రాజధాని ఎదో చెప్పుకోలేని దుస్థితిలో వున్నారు. మూడు రాజధానుల పేరుతొ తీసుకొచ్చిన ఆదేశాలను న్యాయస్థానాలు తిరస్కరించాయి. ప్రజాస్వామ్యవాదుల గొంతులు నొక్కే విధంగా జి.ఓ.నంబర్ 1 తీసుకొచ్చారు. దీన్ని హైకోర్టు కొట్టివేసింది. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు, ఆదేశాల్లో చాలా వాటిని న్యాయవ్యవస్థ ఆమోదించలేదు. పైగా కోర్టులు ఈ ప్రభుత్వానికి మొట్టికాయలు వేయడం పరిపాటిగా మారింది. దీన్ని బట్టి వీరికి పాలనపై ఎటువంటి అవగాహన లేదన్న విషయం స్పష్టమవుతుంది. గృహ నిర్మాణం నిరుపేదలకు గృహనిర్మాణ పథకాల అమలు విషయంలో వైకాపా ప్రభుత్వం విఫలమైంది. జగనన్న కాలనీల పేరుతొ ఇండ్ల నిర్మాణానికి సేకరించిన భూముల తాలూకు రైతులకు, యజమానులకు ఇప్పటికీ నష్టపరిహారం అందించలేని దుస్థితి. భూములిచ్చిన వారు నష్టపరిహారం కోసం అధికార్ల చుట్టూతిరుగుతున్నారు. మరోపక్క జగనన్న కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలూ ఏర్పాటు కాలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే జగనన్న కాలనీలు అతి పెద్ద మురికి వాడలుగా రూపాంతరం చెందే పరిస్థితి నెలకొంది. గతంలో చంద్రబాబు గారి హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు, చంద్రన్న గృహాలు దాదాపు పూర్తయ్యే దశలో వున్నా ఆయా లబ్దిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేయడం సిగ్గుచేటు. విద్యారంగం వైకాపా ప్రభుత్వం విద్యారంగానికి చాలా ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెబుతోంది. కానీ పరిస్థితి మాత్రం దారుణంగా వుంది. కొత్త విద్యా విధానం పేరుతొ ప్రాథమిక పాటశాలలను ఉన్నత పాటశాలల్లో విలీనం చేయడం మూలంగా ప్రాథమిక పాటశాల వ్యవస్థ నిర్వీర్యం అయింది. నాడు – నేడు పేరిట వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఉపాధ్యాయుల పరిస్థితి ఘోరంగా తయారైంది. ఈ నిర్మాణ పనులనూ పర్యవేక్షించే బాధ్యత టీచర్లపై పడింది. డిఎస్సీ నియామకాలు చేపట్టకపోవడంతో ఉపాధ్యాయుల పోస్టులు ఎన్నో ఖాళీగా వున్నాయి. దీంతో ప్రస్తుతం వున్న టీచర్లు పనిభారంతో సతమతం అవుతున్నారు. ఉపాధ్యాయులను



ఉద్యోగుల్లా కాకుండా శత్రువులుగా చూస్తోంది. రకరాకాల యాప్ లు పెట్టి వేధిస్తున్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక కొందరు ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసే పరిస్థితి దాపురిం చింది. గతంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉండేవి. వీటి ద్వారా పేద విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే అవకాశం వుండేది. ప్రభుత్వమే వారు కోరుకున్న పాటశాల, కళాశాలల్లో విద్యను అందించేది. ఈ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను రద్దు చేసింది. ఈ విధానాలతో నాణ్యమైన విద్యాభోదన జరిగే పరిస్థితి లేదు. పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కోసం గతంలో విదేశీ విద్య పథకం వుండేది. ఈ ప్రభుత్వం ప్రపంచంలోని టాప్ 200 యూనివర్సిటీల్లో సీటు వస్తేనే సహాయం అందిస్తామని షరతులు పెట్టింది. మరలా డాన్ని టాప్ 50 యూనివర్సిటీలకు తగ్గించింది. అదీ కోర్సుల వారీగా అని పెట్టి ఆదరణలేని కోర్సులకు పెట్టింది. ప్రతీ జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఉండేవి. ఇప్పుడు అవి కూడా తీసేశారు. వెనుకబడిన తరగతులు జనాభాలో అధికంగా ఉన్న వెనుకబడిన తరగతులకు 56 కార్పోరేషన్లు పెట్టామని ఘనంగా ఈ ప్రభుత్వం చెబుతుంది. అయితే వాటికి ఎటువంటి నిధులు కేటాయించకుండా, మౌలిక వసతులు కల్పించకుండా ..పదవులు ఇచ్చి కూచోడానికి కుర్చీలు కూడా ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. గతంలో కులవృత్తుల వారికి ఎంతో ప్రయోజనకరంగా వున్న ఆదరణ పథకాన్ని రద్దు చేశారు. గంజాయి, మాదకద్రవ్యాలు ఒకప్పుడు దక్షిణ భారతావనికి అన్నం గిన్నెగా పిలవబడ్డ ఆంధ్ర రాష్ట్రం ఇపుడు గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు హబ్‌గా మారిపోవడం విచారకరం. తమ పిల్లలకు ఐఐటి, మెడికల్ ర్యాంకు, సీటు రావాలని కోరుకునే తల్లితండ్రులు ..నేడు తమ పిల్లలు గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడకూడదు అని కోరుకునే స్థాయికి వచ్చిన పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ల బిల్లులు వైకాపా నాయకులు మాత్రమే ఈ రాష్ట్రంలో సంతోషంగా వున్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మించిన కాంట్రా క్టర్లకు సైతం బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ ప్రభుత్వంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు అప్పులు పాలై వడ్డీలు చెల్లించలేని దుస్థితిలో వున్నారు. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం వైకాపా ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందన్నారు.

# టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా మరో 8మందికి ఉద్యోగాలు

### చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జాబ్ ఆఫర్ లెటర్స్



తెలుగుదేశం పార్టీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా మరో ఎనిమిది మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బుధవారం సాయంత్రం ఇక్కడ ఉండవల్లిలోని తన నివాసంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అమెరికా కేంద్రంగా పనిచేసే ఇంటెల్లీసాఫ్ట్ కంపెనీలో ఇండియాలోని తమ స్థానిక కార్యాలయాల నుంచి పని చేసే నిమిత్తం ఉద్యోగాలు పొందిన ఈ విద్యార్థులను చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించి శిక్షణ విషయాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎంపవర్మెంట్ సెంటర్ మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్ఆర్ఐ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ వేమూరు రవికుమార్, టిడిపి బ్రాహ్మణ సాధికారత సంస్థ కో ఆర్డినేటర్ కె బుచ్చిరాంప్రసాద్, ఎంపవర్మెంట్ సెంటర్ అడ్మినిస్ట్రేషన్ విభాగం డీవి రావు, వి బిందు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లూ మీడియా చెరిపేస్తే చెరగని చరిత్ర టిడిపిది

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకొని అమాయకులను బలిచేస్తున్నాడని, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని 42వేల కోట్లు దండుకున్న వ్యక్తి పేదల పక్షం ఎలా అవుతాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పంచనచేరి, ఆయన విసిరే ఎంగిలిమెతుకులకోసం మురిలా విడతో చంద్రబాబు జాతకం గురించి మాట్లాడించిన చెత్తమీడియా, బుద్ధిలేని బ్లూమీడియా ఇప్పటికైనా ఇలాంటివి మానేస్తే మంచిది. గంగవ్వనుచూపిన చెత్తమీడియా గానీ, సాక్షిమీడియాగానీ, ఇంకా రెండుఛానెళ్లు కలిసి మొత్తం బ్లూమీడియా. చంద్రబాబుగారిపై పడి ఏడవడంగా మారింది. జగన్మోహన్ రెడ్డి పదేపదే కొన్నిఛానెళ్లకు, పత్రికలకు కులం అంటగట్టి మాట్లాడు తుంటారు. మరిప్పుడు గంగవ్వను అడ్డంపెట్టుకొని చంద్రబాబు భవిష్యత్తుపై అవహేళనగా మాట్లాడిన మీడియాది ఏకులం? ముఖ్యమంత్రి, మీరుస్పాన్సర్డ్ చేసిన బ్లూ మీడియానే కదా చంద్రబాబుని ఇలా మాట్లాడిం చింది తప్పుకదా? మీతరుపున వకాల్తా తీసుకొని ఈమీడియా ఎగిరిపడుతోంది అని జనం అంటున్నారు. నిజమేనా ముఖ్యమంత్రిగారు చేతనైతేనిజాలు పలకండి. వాస్తవాలు ప్రజలకుచెప్పండి అంతేగానీ సీఎం మిలాఖత్ అయ్యి గంగవ్వలాంటి అమాయకులను అడ్డంపెట్టుకొని చెత్తపనులుచేయవద్దని. చెత్త బ్లూ మీడియాకు తెలుయజేస్తున్నాం. భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలపక్షం ఎలాఅవుతాడు? ధనికులపక్షాన నాయకత్వం వహించే శక్తిమంతుడు ముఖ్యమంత్రి పేదల్నితన్ని, పేదల్ని కాలరాసి, పేదల్ని అణగదొక్కి వారి ఆశయాలపై బంగ్లాలుకట్టిన చరిత్రమీది. మన సీఎం వేసుకునే చెప్పులజత ఖరీదు రూ.1,34,000లు. ఆట సీఎం త్రాగే నీళ్లబాటిల్ ఖరీదు లీటర్ రూ.4,500లు అట అంతఖరీదైన జీవితం గడిపే జగన్మోహన్ రెడ్డి పేదలపక్షం ఏలా అవుతాడు? బెంగుళూరు ఎలహంక లోని జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ ని ఎప్పుడైనా పేదలు చూశారా? తాడేపల్లి భవనాన్ని ముఖ్య మంత్రి ఎప్పుడైన కనీసం తనమంత్రులకు చూపించాడా? మంత్రులు, అధికారులతో పనిలేకుండా అంతా ఏకపాత్రాభినయం చేయడం జగన్మోహన్ రెడ్డిగారికి బాగా అలవాటైంది. తండ్రి అధికారంతో జగన్మోహన్ రెడ్డి కొట్టేశాడని సీబీఐ, ఈడీ తేల్చిన రూ.43వేలకోట్లసొమ్ము పేదలది. అందులో చెప్పులుకుట్టుకునేవాడు, రిక్షాతొక్కేవాళ్ల కాయకష్టం చేసేవాళ్లు, బడుగు బలహీనవర్గాల సొమ్ముంది. అలాంటివాళ్ల సొమ్ము కాజేసిన మీరు పేదలపక్షమా? పేదలకు కూడు, గుడ్డ, నీరు ఇవ్వాలన్న ఆశయాలతో పనిచేసే టీడీపీ పార్టీ పేదల పక్షమని, నూటికి నూరుపాళ్లు జగన్ ధనవంతుల పక్షమని ఆయన ఎద్దేవా చేశారు.

## విద్యావ్యవస్థను అథమ స్థాయికి చేర్చిన ఘనత జగన్‌రెడ్డిదే : డోలా బాల వీరాంజనేయస్వామి



విద్యా వ్యవస్థలో ప్రథమ స్థాయిలో ఉండాల్సిన రాష్ట్రం అథమ స్థాయికి చేర్చారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద గొప్పలు చెప్పి తల్లిదండ్రులతో అప్పులు చేయిస్తూ విద్యార్థులను ముప్పు తిప్పలు పెట్టిస్తున్నారని కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 ఏళ్లల్లో 3విడతల ఫీజ్ రీయంబర్స్ మెంట్, 4 విడతల వసతి దీవెన పెండింగ్ లో పెట్టడంతో చదువులు పూర్తి అయిన దాదాపు 2 లక్షల మందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీంతో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లేక, ఉద్యోగావకాశాలు చేసుకునే వీలులేక విద్యార్థులు రోడ్డున పడుతున్నారు. ఏడాదికి 4 విడతలుగా అమలు చేస్తున్న విద్యా దీవెన 2023-24వ ఏడాదికి మాత్రం 2 విడతలతోనే సరిపుచ్చారు. క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూన్నామంటూ తప్పుడు ప్రకటనలు, అబద్దపు ప్రచారం పత్రికాల ప్రకటనల ద్వారా చేస్తున్నారు. 2021-22లో 1 విడత, 2022-23లో 2 విడతలు అమలు చేయలేదు. అంటే విద్యా దీవెన కింద 3 క్వార్టర్లకుగాను రూ.2,100 కోట్లు, వసతి దీవెన కింద 4 క్వార్టర్లకు గాను రూ.2,400 కోట్లు మొత్తం రూ.4,500 కోట్లు విద్యార్థులకు బకాయిలు పెట్టారు. ఇప్పటి వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం విద్యా దీవెనకు రూ.10,636.37 కోట్లు ఖర్చు చేశామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బకాయిలు రూ.4,500 కోట్లు పోను వాస్తవ లెక్కల ప్రకారం రూ.6,136.37 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. సకాలంలో జగన్ రెడ్డి ఫీజులు కట్టకపోవడంతో విద్యార్థులకు యాజమాన్యాలు నోటీసులు పంపిస్తున్నారు. ప్రైవేట్, ఎయిడెడ్, అన్ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి విద్యాదీవెన, వసతి దీవెనలు నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారు. దీనితో 1.7 లక్షల మంది చదివే పీజీ విద్యార్థుల్లో 80 శాతం మంది జీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేశారు. విద్యా వ్యవస్థలో ప్రథమ స్థాయిలో ఉండాల్సిన రాష్ట్రాన్ని అథమ స్థాయికి నెట్టేశారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య లోపించడంతో విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎన్ఆర్ఐ టిడిపి



పెదకూరపాడులో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన అడుసుమల్లి బాల వెంకటేశ్వర్లు అనే యువకుడి కుటుంబానికి ఎన్ఆర్ఐ టీడీపీ ఆర్థిక సాయం అందించింది. గత నెలలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వెంకటేశ్వర్లు కుటుంబానికి టీడీపీ ఎన్ఆర్ ఐ విభాగం రూ. 8,71,200 ఆర్థిక సాయం చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ప్రతినిధులు మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఆర్ టీడీపీ ప్రతినిధులు వేమూరి రవి, ఎం.మల్లిక్, ఎ.వెంకట్, బుచ్చి రాం ప్రసాద్ పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లు కల్పించాలని డిజిపికి, ఆర్‌టిసి ఎండీకి లేఖ



ఈ నెల 27, 28 వ తారీఖుల్లో జరగనున్న మహానాడుకు భద్రతా ఏర్పాట్లు కల్పించాల్సిందిగా కోరుతూ డీజీపీకి, రవాణ ఏర్పాట్లు కొరకు ఆర్.టి.సి ఎండీకి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు లేఖలు రాశారు. రాజమహేంద్రవరం, కడియం మండలంలోని వేమగిరి గ్రామంలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించాం. మహానాడుకు లక్షలాదిమంది ప్రజలు హాజరవుతారు. ఎటువంటి అవాంఛిత సంఘటనలు చోటుచేసుకోకుండా తగింత పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయండి. సాధారణ ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా తగు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం.ప్రజలు మహానాడుకు విచ్చేసేందుకు అద్దె బస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఆర్.టి.సి ఎండీని అచ్చెన్న కోరారు.

# మహానాడు ఏర్పాట్ల దృశ్యాలు
















చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆర్-5 జోన్ పేరుతో ప్రశాంతమైన అమరావతి రాజధానిలో వైసీపీ ప్రభుత్వం సృష్టించే అల్లర్లకు ప్రజలు చరమగీతం పాడాలి

- ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి

## వైసీపీ ప్రభుత్వం పాలనలో విఫలమైంది: కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట మండలం, లక్కవరపుకోట గ్రామంలో ఉన్న శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ 2019-2023 ఈ నాలుగేళ్లల్లో వైసిపి ప్రభుత్వం, నియోజకవర్గంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే, వైకాపా నాయకులు రాష్ట్రానికి, శృంగవరపుకోట నియోజకవర్గానికి ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చారని శాంతియుతంగా, ఆమె సూటిగా ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు సహకారంతో శృంగవరపుకోట నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన గిరిజన విశ్వ విద్యాలయం, ఎం.ఎస్.ఎం.కె పార్క్, పతాంజలి, ముఖ్యంగా విశాఖ-అరకు ఏజన్సీ ప్రాంతానికి ముఖద్వారముగా ఉన్న పర్యాటక కేంద్రాలు వంటి వివిధ అభివృద్ధి పనులు టీడీపీ హయాంలో చేపట్టినవి. నేడు ఈ ఇవి ఏవీ కూడా శృంగవరపుకోట నియోజకవర్గములో వైసీపీ నాయకులు గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ పట్టించుకోకపోవడానికి గల కారణాలు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేతకాని పాలనలో విఫలం అయిందని ఎస్.కోట టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి విమర్శించారు.

## ఘనంగా కోళ్ల రాంప్రసాద్ జన్మదిన వేడుకలు





కొత్తవలస మండలం, మంగళపాలెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ పాలమరశెట్టి చిన్నప్ప, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ 59వ ఇరువురికి ఒకే రోజున పుట్టినరోజు సందర్భంగా మంగళపాలెంలో వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, కొత్తవలస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఇరువురికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురిని శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి తినిపించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలుగుదేశం పార్టీలో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బంగారు రమేష్, కోరుపోలు అప్పారావు, ఎల్లపు సూరిబాబు, కర్రి చంద్రశేఖర్ (చిన్నా), గొంప దుర్గా ఉమేష్, పొట్నూరు వేంకట రత్నాజీ, జి.ఎస్.నాయుడు, కాపుగంటి శ్రీనివాసరావు, చెక్కా కిరణ్ కుమార్, అనకాపల్లి చెల్లయ్య వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), అక్కిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్ రెడ్డిని కాపాడేందుకు సీఎం విశ్వప్రయత్నాలు: కోండ్రు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వరుసగా మూడు సార్లు వివిధ కారణాలతో కడప ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు గైర్హాజరవ్వడం, ఎప్పటికప్పుడు విచారణ వాయిదా కోరుతూ వచ్చినా బాబాయిని చంపిన పాపం వదలక అరెస్ట్ అవ్వడం ఖాయం అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. ప్రతిపక్ష నాయకులు తప్పు చేయకున్నా, ఎలాంటి ఫిర్యాదులు లేకున్నా గోడలు దూకి, టెర్రరిస్టుల మాదిరి అరెస్టు చేస్తున్న జగన్ రెడ్డి, సొంత బాబాయి హత్య కేసులో నిందితులకు ఎందుకు అండగా నిలుస్తున్నారో సమాధానం చెప్పాలని కోండ్రు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీబీఐ వారు తమ నిజాయితీని నిరూపించుకోవాలంటే, అవినాష్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపి, వివేకానంద రెడ్డి హత్య కేసులో సూత్రధారులు, పాత్రధారులు అందరినీ న్యాయస్థానంలో నిలబెట్టాలని, వివేకానంద రెడ్డి కూతురు సునీతకు న్యాయం చేయాలని కోండ్రు కోరారు.

## టీడీపీ పెద్ద పండుగ మహానాడును విజయంవతం చేయాలి: కోవెలమూడి



ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ నెల 27,28వ తేదిల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయంవతం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర కోరారు. గుంటూరులో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమైన ఆయన మహానాడును పురస్కరించుకుని గుంటూరు నగరంలో చేపట్టనున్న అలంకరణ, జనసమీకరణ తదితర ఏర్పాట్లపై నేతలతో చర్చించారు. తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగగా పిలిచే ఈ మహానాడు కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జగన్ నువ్వు ఇచ్చిన హామీల్లో ఎక్కడ: బుడుమురి గోవింద్



45 సంవత్సరాలకే మహిళలకు ఇస్తానన్న పింఛను ఎక్కడ, కేంద్రంతో సంబంధం లేకుండా రైతు భరోసా కింద ఇస్తానన్న 12,500ఎక్కడ, రెండేళ్లలో పూర్తి చేస్తానన్న కడప ఉక్కుపరిశ్రమ ఎక్కడ అని విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమురి గోవింద్ ప్రశ్నించారు. రేషన్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తానన్న హామీ, వారంలో మీ ఇంటికి నడుచుకుంటూ వస్తుందన్న రేషన్ కార్డు, వారంలో రద్దు చేస్తానన్న సిపిఎస్, కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఇస్తానన్న అమ్మఒడి పథకం ఎక్కడ అని ప్రశ్నించారు. పరుగులు పెట్టిస్తానన్న పోలవరం, అమరావతి ఎక్కడ ? ప్రతి సంవత్సరం జనవరిలో విడుదల చేస్తానన్న ఉద్యోగ క్యాలెండర్ ఎక్కడ నువ్వు నమ్మబలికిన హామీలు ఎక్కడ అని బుడుమురి గోవింద్ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. 2024లో రౌడీ రాజ్యం పోయి రామరాజ్యం రావాలి అన్ని కులాలు, మతాలు బాగుపడాలి అని వ్యాఖ్యానించారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు



అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో భారత సమాజ్ పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి తోపాటు .వైసీపీ,సిపిఎం పార్టీలకు చెందిన 60 మంది నాయకులు టీడీపీ మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అబ్రహం పాల్గొన్నారు. ముందుగా వైసీపీ, బిఎస్పి,సిపిఎం పార్టీలకు చెందిన అన్నపూర్ణ, బంగారు విజయ్, ఉమ మహేశ్వరరావు, చిన్నరావు తదితర నేతలను టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పేదలకు ఆలపాటి పెళ్లి కానుక



తెనాలి నియోజకవర్గంలో జూన్ 1 నుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద వారి కుటుంబంలో జరిగే వివాహాలకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్లి కానుక అందజేయనున్నామని గుంటూరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు శాఖమూరి నారాయణ ప్రసాద్ (చిన్న) తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖమూరి చిన్న మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా తెనాలిలో శఖ పురుషుడు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సంగతి అందరికి తెలిసిందే అని ఆ వేడుకలు ముగింపు అవుచుండగానే మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మరో విన్నూత్న పథకానికి శ్రీకారం చుట్టారు అని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబం వారు వారి ఇళ్లలో వివాహాలు జరుపుకుంటే పది రోజులు ముందుగా తెనాలి టిడిపి కార్యాలయంలో కమిటీ వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ వధువు/ వరుడు తెనాలి నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలనీ వదువు/ వారిని మత ఆచారం ప్రకారం మంగళ సూత్రం లేదా ఉంగరం పెళ్లి కానుకగా నేరుగా పెళ్లి పందిరిలోనే అందజేస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం తెనాలి పార్టీ కార్యాలయంలో సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సోమవరపునాగేశ్వర రావు, ఈదర వెంకటపూర్ణ చంద్, గుమ్మడి ప్రసాద్, అక్కిశెట్టి వెంకటేశ్వర రావు, మల్లవరపు విజయ్,తవ్వా నాగ ప్రసాద్, దంతాల ప్రేమ్ కుమార్, కుదరవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అమరావతినే రాజధానిగా కొనసాగించాలని రాజధాని రైతులు, మహిళలు శాంతియుతంగా తుళ్లూరులో దీక్ష చేస్తుంటే పోలీసులు అడ్డుకొని రైతులపై దాడులకు పాల్పడటం దారుణం

– పాతర్ల రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి

# మహానాడు సభ ఏర్పాట్లను పరిశీలించిన ప్రత్తిపాటి



తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రిలో జరుగు మహానాడు కార్యక్రమం పనులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు తెలిపిన మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు, సభ ప్రాంగణాన్ని ఉద్దేశించి పుల్లారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్టీఆర్‌పై ఉన్న ప్రేమ, మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకం, మన యువ నాయకుడు నారా లోకేష్ ఉన్నారన్న ధైర్యంతో ఈ మధ్య రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా ముందుకు నడుస్తున్నారని, ఈ నేల 27, 28 తేదీల్లో జరుగు మహానాడు కార్యక్రమానికి లక్షలాదిగా మంది తరలి వస్తారని, ఈ రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలన చూసి విసిగి పోయారని, రానున్నది ప్రజల పరిపాలన అని తెలిపారు. ఈ పరిశీలనలో మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట రాజు, అప్పలనాయుడు, హరీష్, చిలకలూరిపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, చిలకలూరిపేట 10వ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ, పార్టీ సీనియర్ నాయకులు గట్టినేని రమేష్ పలువురు నాయకులు సభ ప్రాంగణాన్ని పరిశీలించారు.

# శాంతియుత నిరసనలను పోలీసులు అడ్డుకోవడం తగదు: పాతర్ల



రాజధాని అమరావతిలో రైతులు, మహిళలపై పోలీసులు దౌర్జన్యం చేయడం దారుణమని, రైతులకు సంఘీభావం తెలియజేస్తూ ఆర్ -5 జోన్ వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను పోలీసులు బలవంతంగా భగ్నం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భం గా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అభివృద్ధికి విలువైన భూములు ఇచ్చిన రైతులు తమకు న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన దీక్ష చేపడుతుంటే వారిపై పోలీసులు బూతులతో రెచ్చిపోయి ప్రవర్తించడం బాధాకరమ న్నారు. మహిళా రైతులపై బూతులతో విరుచుకుపడిన డీఎస్పీ పోతు రాజుపై చర్యలు తీసుకోవాలని, రాజధాని కోసం రైతులు భూములు ఇచ్చిన పాపానికి ఇదేనా ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. ప్రభుత్వ తీరును ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం పోలీసుల కు పరిపాటుగా మారిందన్నారు. రైతుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించి వృద్ధులు, మహిళలను ఈడ్చి పడేయడంతో పలువురి రైతులకు గాయాలైయన్నారు. ఆర్-5 జోన్‌ను వ్యతిరేకిస్తూ తెనాలి శ్రావణ్ కుమార్ చేపట్టిన నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేసి అక్రమ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం సిగ్గుచేటున్నారు. అమరావతి రాజధాని కోసం రైతులు ఇచ్చిన 34 వేల ఎకరాల లో సెంటు పట్టాల పేరుతో జగన్ ఎన్నికల స్టంట్స్‌కు పాల్పడుతు న్నారని, పేదల పట్ల జగన్ ప్రభుత్వా నికి అంతటి ప్రేమే ఉంటే ఇడుపులపాయలో దోచుకున్న భూముల్లో ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను ఇంతవరకు పేదలకు అందించకుండా మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడా అమలు కానీ 144 సెక్షన్ కేవలం రాజధానిలో మాత్రమే ఎందుకు అమలు చేస్తున్నారని నిలదీశారు. అమరావతి ప్రాంత రైతులకు న్యాయం చేసిన అనంతరమే ఇతరలకు అక్కడ పట్టాలు ఇవ్వాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

# రండి తరలి రండి సర్పంచుల హక్కుల సాధనకై ఉద్యమిద్దాం: వైవిబి



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచుల సమస్యల సాధనకై ఈనెల 26వ తేదిన ఏలూరు నగరంలోని ఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచుల సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. జిల్లాలో సర్పంచులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధులు, విద్యుత్ బకాయిలు పేరుతో దొంగిలించడాన్ని నిరసిస్తూ జరిగే ఈ కార్యక్రమానికి సర్పంచులు అందరూ హాజరు కావాలని కోరారు. నరేగా నిధులు కేటాయింపు, సర్పంచుల అధికారాలను తీసివేయడం, గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్ల ద్వారా సర్పంచుల హక్కులు - అధికారాలు, విధులు - బాధ్యతలను హైజాక్ చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేసి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం తదితర సమస్యలపై సవివరంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పథకాన్ని రూపొందించి తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచుల అందరూ రాజకీయాలకతీతంగా ఈ సదస్సులో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ దోరణిని ఎండగట్టాలని వై.వీ.బి కోరారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com



ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన చింతలపూడి నియోజకవర్గం, కామవరపు కోటలో మినీ మహానాడులో జోన్ 2 పరిశీలకులు ప్రత్తిపాటి పుల్లారావు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీమంత్రి పీతల సుజాత ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడిపోవడం తథ్యమని తెలిసే.. ప్రజల నెత్తిన అప్పుల భారం మోపుతున్నాడు



ఒక వైపు వేసవి తాపంతో ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు మధ్యాహ్న సమయాల్లో విద్యుత్ కోతలతో విధిస్తూ ప్రజల్ని ముప్పుతిప్పలు పెట్టడం దారుణమని తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలపై రూ.57వేల కోట్ల భారాలు వేయడాన్ని నిరసిస్తూ తోట్లవల్లూరు సబ్‌స్టేషన్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో ఒక్క యూనిట్ అధనపు విద్యుత్ ఉత్పత్తి చేయకపోగా, తన లూటీ, దోపిడీ కోసం ఇష్టానుసారంగా ఛార్జీలు పెంచి ప్రజలపై ఛార్జీల భారం మోపారని మండిపడ్డారు. సర్ ఛార్జీలు, ట్రూప్ అప్ ఛార్జీలు అంటూ పేదలపై భారాలు వేయడం దుర్మార్గమని, నేడు రాష్ట్రంలో అమలు చేస్తున్న అప్రకటిత కోతలే జగన్‌రెడ్డి పాలనకు కత్తివేటు కాబోతోందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి విద్యుత్ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు.

## జగ్గంపేట నియోజవర్గం సర్వసభ్య సమావేశం




స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జగ్గంపేట నియోజకవర్గం సర్వసభ్య సమావేశం రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ కాకినాడలో జలిగిన మినీ మహానాడు విజయవంతం చేశారని అదేవిధంగా ఈనెల 27, 28 తేదీల్లో రాజమండ్రి లో జరిగే మహానాడు 2023 విజయవంతం చేయాలని విజయవంతం చేయాలని జ్యోతుల నెహ్రూ విజయం కోసం ప్రతి ఒక్కరు ఇప్పటి నుండి కంకణ బద్ధులై పని చేయాలన్నారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగే చరిత్రాత్మక మహానాడు, యుగపురుషుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావాలని కోరారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో కంటి వెలుగు పథకం ఉందని ఆపార్టీ ప్రజాప్రతినిధులు చెప్పుకుంటున్నారే కాని ఆ విధమైన వైద్యసేవలు అందించిన దాఖలాలు ఎక్కడా లేవు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది. - గద్దె రామమోహన్, ఎమ్మెల్యే



## ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యం

అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ చుట్టగుంట చైతన్య కాలేజీలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఇటీవల జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న 300 మందికి బుధవారం ఉచితంగా కళ్ళ జోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వేలాది మందికి కంటి పరీక్షలు చేసి కళ్ళ జోళ్ళు పంపిణి చేశామని, కంటి ఆపరేషన్లు చేశామని అన్నారు. నందమూరి తారకరామారావు ఆశయ సాధన కోసం నిరంతరం పాటు పడుతామని, ఆయన చూపిన బాటలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం కంటి వెలుగు అని ప్రచార చేసిందని, కానీ కంటి వెలుగు ఎక్కడ కనిపించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పడాల గంగాధర్, పునుగుమాటి మోహన్ రావు, వడ్డేపల్లి కేశవరావు, మొకర గురునాధం, సప్పా శ్రీను, సగర అప్పారావు, వడ్డే సుబ్బరావు, ఈశ్వర్ పేరేపి, రేపాకుల శ్రీనివాస్, గుళ్ళపల్లి శంకర్, దోమకొండ రవి, షేక్.షకీలా, దేవరపల్లి ఆంజనేయులు, పడాల నాగు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ శతజయంతిని విజయవంతం చేయాలి

రాజమహేంద్రవరంలో జరగనున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ కోరారు. పెదకూరపాడు టిడిపి కార్యాలయంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ, రాష్ట్ర అనుబంధం కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ నెల 27, 28 తేదీలో రాజమహేంద్రవరం, వేమగిరిలో జరగనున్న మహానాడు, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.



## పసుపు పండగ ఏర్పాట్లపై సమీక్ష

ఎన్టీఆర్ శతజయంతి ఏర్పాట్లపై తిరువూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దేవదత్ ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడుకు తిరువూరు నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాజమండ్రిలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బస్సులను కేటాయించల్సిందిగా తిరువూరు ఏపీఎస్ఆర్టీసీడిపో మేనేజర్‌కి అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మరోసారి మోసపోవద్దు

సీఎం జగన్, ఎమ్మెల్యే ఆర్కే మాయమాటలు నమ్మి నియోజకవర్గ ప్రజలు మరోసారి మోసపోవద్దని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హితవు పలికారు. మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్ లో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గెలవగానే మంగళగిరిలో నియోజకవర్గంలోని పేదలకు ఏ గ్రామంలో ఉన్న వారికి ఆ గ్రామ పరిధిలోనే అన్ని మౌలిక వసతులతో కూడిన 20 వేల ఇళ్లు కట్టించి ఇస్తామని లోకేష్ తరుపున వాగ్దానం చేశారు. 2022 నవంబర్ లోనే,నారా లోకేష్ నియోజకవర్గంలోని పేదలకు 10 వేల ఇళ్ళు మౌలిక సదుపాయాలతో కట్టించి ఇస్తామని చెప్పారు. ఆ హామీతో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలవ్వగా, ఎమ్మెల్యే ఆర్కే రామకృష్ణారెడ్డికి చలిజ్వరం వచ్చిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలకు మేము వ్యతిరేకం కాదు..కనీసం రెండు సెంట్లకు తగ్గకుండా ఇవ్వాలని మా డిమాండ్ అన్నారు. సెంటు భూమిని నిరుపేదలకు కేటాయిస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంగళగిరి నియోజకవర్గంలో లోకేష్ బాబును ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లను గాలికొదిలేసి సెంటు భూమిలో ఇళ్ల పట్టాలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ఇప్పుడు అమరావతిలో నిరు పేదలకు చెల్లని సెంటు భూమి ఇస్తామని కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాజధానిలో 2 సెంట్లు తగ్గకుండా పేదలు గర్వపడేలా ఇళ్ళు నిర్మించాలనేది చంద్రబాబు ఆలోచన ఆయన అన్నారు. నవులూరు, కృష్ణాయపాలెం, నిడమర్రు, గ్రామాల్లో 1833 ఇళ్ల నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఇప్పటికీ పేదలకు ఇవ్వలేదు. టీడీపీ అధికారంలోకి



వస్తూనే పేదలందరికి పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఇప్పుడు సెంటు భూమి తీసుకొని మోసపోయిన వారికి కూడా ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. మీకు చేతనైతే ముందు ఆ టిడ్కో గృహాలను పేదలకు ఇవ్వాలన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి వారి సొంత గ్రామం పెద్దకాకాని చెందిన వారికి మాత్రమే కృష్ణాయపాలెంలో ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు తెలిపారు. నిడమర్రు గ్రామానికి 4 కిలోమీటర్ల దూరంలో ఇస్తున్న ఇళ్ల పట్టాలు ఇస్తామంటున్నారు కానీ అవి పేదలు ఉండటానికి ఉపయోగకరంగా లేవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపై కేసులు పెట్టిన ఘనత ఆర్కేకే దక్కుతుందని ఆరోపించారు. రాజధాని పేరు చెప్పి గెలిచిన ఆర్కే తన భూములను అధిక ధరకు అమ్ముకున్నట్లు చెప్పారు. పేదలకు ఇళ్లు నిర్మించలేని జగన్‌కు మాత్రం ప్రతి ఊరులో ఒక ప్యాలెస్ ఉండాలని ఆరోపించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంగళగిరి పరిధిలో 1833 టిడ్కో గృహాలు నిర్మిస్తే వాటికి కేవలం మౌలిక సదుపాయాలు కల్పించి ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి 4 సంవత్సరాలు అయినా చేతకాలేదని విమర్శించారు. ఈ సమావేశంలో నందం అబద్ధయ్య, దామర్ల రాజు, తోట పార్థసారధి, వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు, కేశంనేని శ్రీఅనిత, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్.యర్రగుంట్ల భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజాగ్రహం







పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ బుధవారం తెనాలి ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యలయం వద్ద మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ టిడిపి నేతలతో కలిసి నిరసన తెలియజేశారు. వైసీపీ కరెంట్ చార్జీలు పెంచి రైతుల ,వాణిజ్య , సామాన్యుల నడ్డి విరుస్తుందని, వేసవిలో పగలు రాత్రి తేడా లేకుండా విపరీతమైన కరెంట్ కోతలతో చిన్న పిల్లలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సబ్‌స్టేషన్ ముట్టడి** : గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారం పాత గుంటూరు రైతు బజార్ వద్ద సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి కమిషన్ల దోపిడి, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57 వేల కోట్లకు పైగా భారం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ రాజా మాస్టర్ గారు మరియు డివిజన్ల అధ్యక్ష, కార్యవర్గంతో పాటు,కార్పొరేటర్లు,కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అన్నీ అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

జగ్గయ్యపేటలో 324 రోజులుగా అన్నా క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోంది. బుధవారం టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వితరణతో అన్న క్యాంటీన్‌లో భోజన వసతులు ఏర్పాటు చేశారు. శీరాం చిన్నబాబు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, పద్మనాభం కుటుంబరావు ప్రారంభించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబు కావాలా? ఒక్క చాన్స్ అని చెప్పి లక్షలాది రూపాయలు చెప్పులు వాడుతున్న జగన్ కావాలా

- వర్ల రామయ్య, పొలిట్ బ్యూరో సభ్యుడు

# ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాల్సిందే

## విజయవాడ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో వక్తల డిమాండ్







విజయవాడ ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ ఆవరణలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా తెలుగువారి ఆత్మగౌరవ ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ శత జయంతి తెలుగువారి ఆత్మగౌరవ ఉత్సవం (మినీ మహానాడు) మాజీ మంత్రివర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బోండా ఉమామహేశ్వరరావు, కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, జాతీయ కమిటీ నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరాం, పరుచూరి అశోక్‌బబు, శ్రీరాం తాతయ్య రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె రామమోహన్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తంగిరాల సౌమ్య, శావల దేవదత్, రాష్ట్ర కమిటీ నాయకులు వేమూరి ఆనంద్ సూర్య, నల్లగట్ల స్వామిదాస్, నాగుల్ మీరా, బొద్దులూరి వెంకటేశ్వరరావు, లుక్కా సాయిరాం గౌడ్, జువ్వా రామకృష్ణ, గన్నే వెంకట నారాయణ ప్రసాద్, దెన్నుపాటి గాంధి సాదరబోయిన ఏడుకొండలు, పెందుర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆచంట సునీత, గొట్టుముక్కల రఘురామరాజు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, రాష్ట్ర సాధికార కన్వీనర్ ఎరుబోతు రమణారావు, మరుపిళ్ల తిరుమలేశ్, భానుసింగ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించారు, ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలైన పూర్తిచేయులేదు వెంటనే పూర్తిచేయాలని, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి వార్డును టీడీపీ ప్రభుత్వంలో 12 కోట్లతో పనులు ప్రారంభించారు నేటి వరకూ పూర్చిచేయలేదని, వెంటనే పూర్తిచేయాలని తీర్మానించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మునేరు, పోలంపల్లి ఆనకట్టను పూర్తి చేయాలి, ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పూర్తిచేయాలి, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని, చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేసి నాగార్జునసాగర్ కాలువల ద్వారా గోదావరి జలాలను తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ నియోజకవర్గ రైతులకు అందజేయాలని, తిరువూరు నియోజకవర్గ రైతాంగానికి జీవనాధారమైన పిట్టలవారి గూడెం ప్రాజెక్టును పూర్తిచేయాలి, ఎ.కొండూరులో కిడ్నీ బాధితులకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని, విజయవాడ తూర్పులో బెంజిసర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం కారణంగా తొలగించిన కాకాణి వెంకటరత్నం విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్టించాలని, సైడ్ డ్రైన్స్‌కి రక్షిత నిర్మాణాలు చేయాలని, విజయవాడ పశ్చిమలో దశాబ్దాలుగా కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి నిబంధనలు లేకుండా ఇళ్ల పట్టాల మంజూరు,



శాశ్వత తాగునీరు పరిష్కారం. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి, ఎంపీ కేశినేని నాని కృషితో గత టీడీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 461 కోట్ల నిధులను సద్వినియోపరచి అంతర్గత డ్రైనేజ్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, నందిగామ నియోజకవర్గంలో సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి, జీఓ 3 ఇళ్లు పునరుద్ధరించి అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కేటాయించాలని, 2014-19లో 90,072 గ్రామ పంచాయితీల్లో 62వేల కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేశారు, ఈ ప్రభుత్వమొచ్చాక 14-15 ఆర్థిక సంఘం నిధులను వాడుకుని అభివృద్ధికి విఘాతం కల్పించారు తక్షణమే ఆ నిధులను విడుదల చేసి గ్రామపంచాయితీలను ఆదుకోవాలని తీర్మానించారు.

ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలలు చంచల్‌గూడ జైలులో గడిపిన వ్యక్తి, 43వేల కోట్ల అవినీతికి పాల్పడ్డాడని సీబీఐ చెప్పిన వ్యక్తి, ప్రతి శుక్రవారం కోర్టుకు రావాలని ఆదేశించి కోర్టు, ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా వచ్చాయి ఇతనికి సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ కూడా చెప్పింది మరి మన రాష్ట్ర ప్రజలు అటువంటి వ్యక్తిని గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు, అదే రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ ఆరోజున ఆలోచించి ఇటువంటి వ్యక్తులు కూడా అధికారాన్ని చేపట్టే అవకాశమున్నదని గ్రహిస్తే ఆ రోజునే ఏదో మెలిక పెట్టి ఇటువంటి అవినీతిపరులు, నేరచరితుడు ముఖ్యమంత్రి అలంకరించ కుండా చేసేవారని నేను అనుకున్నాను, రాష్ట్ర ప్రజలు మీ సంక్షేమం కోసం, మీ బిడ్డల కోసం ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబు కావాలా? ఒక్క చాన్స్ అని చెప్పి లక్షలాది రూపాయలు చెప్పులు వాడుతున్న జగన్ కావాలా? తేల్చుకోవాలని ప్రజలకు సూచించారు. 2004కు ముందు మీ కాళ్ల వేసిన చెప్పుల ఖరీదు రూ.799 కాదా? నేడు 140000 చెప్పులు ఎలా వేస్తున్నాను, మీరేమైనా కష్టపడ్డావా, ఇటుక ఇటుక పేర్చావా, ఎక్కడ నుంచి వచ్చింది ఇంత ఆస్తి, అప్పుడు చంద్రబాబు రూ.60 హిమాలయ నీరు తాగితే గగ్గోలు పెట్టారు, నేడు ఈ సీఎం జగన్ తాగే వాటర్ బాటిల్ రూ.6599 అన్నారు. 2004లో ఏమీలేని జగన్ దేశంలో అత్యంత ధనవంతమైన ముఖ్యమంత్రిగా ఎలా తయారయ్యారని దీనికి సమాధానం చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

నెట్టెం రఘురాం మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన, చరిత్ర ప్రసిద్ధుడైన, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీ రామారావు గారని, 9 నెలల కాలంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఈ రాష్ట్రంలో 202 అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపొంది ప్రభుత్వ స్థాపన జరిగిందన్నారు, భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయుడానికి కుల,మత,వర్గ, విచక్షణ లేనటువంటి అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసినది ఎన్టీఆరే భారతదేశంలో సంక్షేమ రాజ్యాన్ని అమలు చేసింది. ఎన్టీఆరే సిద్ధాంతాలను, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆనాటి అశోకుడు, శాతవాహనుడు, శ్రీకృష్ణ దేవరాయలు, రుద్రమదేవి, ఎన్టీ రామారావు లాంటి వారే గుర్తుండిపోతారని పేర్కొన్నారు.

దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరాన్ని గోదారిలో ముంచాడు, నిర్వాసితుల్ని నట్టేట ముంచాడు, అమరావతిలో 50వేల మంది పనిచేసేవాళ్లు మూడు రాజధానులని జగన్ డ్రామాలాడుతు, ఇవాల చింతలపూడి ఎత్తిపోతల పథకం మొత్తం మెట్ట ప్రాంతమంతా సశ్యశామలమై అయ్యేది, 4వేల కోట్లు ఖర్చు చేశాము, కేవలం 1000 కోట్లు ఖర్చుపెడితే పథకం పూర్తయ్యేది, జగ్గయ్యపేట, నందిగామ గుండెకాయ వేదాద్రిని పక్కన పెట్టేశాడు, లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ నాశనం చేసేశాడు, రైతు, రైతు కూలీ ఆనందంగా లేడు, భవన నిర్మాణ రంగ కార్మికులు, ఏ వర్గం కూడా ఆనందంగా లేదు, బాబాయ్ హత్య కేసులో తమ్ముడు బయటపడ్డాడు, ఆ హత్యకేసునుంచి బయటపడటానికి జగన్‌రెడ్డి రాష్ట్ర హక్కుల్ని కేంద్రం ముందు తాకట్టు పెట్టాడు, మొత్తం మనకు రావలసిన నిదుల్ని గాలికొదిలేశాడు.

బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మేలుచేయటం గాని, బడుగు బలహీనవర్గాలను గుర్తించడం కాని ఏరోజూ చరిత్రలో లేవు, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించినాకే బడుగు బలహీనవర్గాలు, యువతకి, దళిత వర్గాలకు, మైనార్టీ వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లభించటం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, దేశానికే ఆదర్శవంతంగా సంక్షేమ పథకాలన్నీ రూపకల్పన చేసి అన్న ఎన్టీఆర్ పేదవారికి అందించింది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ దుర్మార్గపు పాలన చేస్తున్నాడని, జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి రామన్న రాజ్యం, చంద్రన్న రాజ్యం తీసుకురావాలన్నారు.

కొణకళ్ల నారాయణరావు మాట్లాడుతూ పేదవారికి సంక్షేమ పథకాలు మొదలుపెట్టి దేశంలో ఎన్టీఆర్ గారు ఒక్కరే. జనాభాలో సగభాగమున్నా బీసీలకు రాజ్యాధికారం లేదు, ఏ రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇవ్వలేదు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు బీసీలను వెన్నెముకగా చేసుకుని, వారికి నిజంగా అవకాశమిచ్చారని, సంక్షేమానికి ఎన్టీఆర్, అభివృద్ధికి చిరునామా చంద్రబాబు అన్నారు. చంద్రబాబు హయాంలో ఈ రాష్ట్రంలో అభివృద్ధిలో ముందుటే ఈ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అవినీతిలో నెంబర్ 1 రాష్ట్రంగా మారిందన్నారు.

పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగంటే ఏంటో ప్రపంచానికి తెలియజేశారు. ఆయనది సంక్షేమం, చంద్రబాబుది అభివృద్ధి అని, రాబోయే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితిల్లో రాష్ట్రంలో 160 పై సీట్లలో తెలుగుదేశం పార్టీ గెలవాలని, ఈ రాష్ట్రానికి ఏం కావాలంటే బిడ్డకు తల్లిపాలు ఎంత అవసరమో ఈ రాష్ట్రానికి చంద్రబాబు పాలన అంతే అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రసంగించారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



"ఒక వైపు వేసవి తాపంతో ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు విద్యుత్ కోతలతో ప్రజల్ని ముప్పుతిప్పలు పెట్టడం దారుణం
– పరిటాల శ్రీరాం, మాజీ మంత్రి

# పరిటాల శ్రీరామ్ సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు



ధర్మవరంలో వైసీపీ ఓటమి ఎప్పుడో ఖారారైందన్న శ్రీరామ్ కొత్త, పాత నేతలతో టీడీపీ మరింత బలోపేతమవుతుందని వ్యాఖ్యిపించించారు. ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీ తమకు బలంగా ఉందని చెప్పుకునే ముదిగుబ్బ మండలంలో ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. వైసీపీ నాయకులు వరుసగా ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా ముదిగుబ్బ మండల కేంద్రంనుంచి నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముదిగుబ్బ క్లస్టర్ ఇన్చార్జ్ మనోహర్, వడ్డే నారాయణస్వామి ఆధ్వర్యంలో అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ముదిగుబ్బ మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన రాజు, గంగులప్ప, అనిల్, వెంకటేష్, ముత్తయ్య, నాగరాజు, మహేష్, అంకాలప్ప తోపాటు మొత్తం 20 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. పరిటాల శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్నేళ్లుగా వైసీపీలో తాము ఎంతో కష్టపడినా సరైన గుర్తింపు లేదని, అందుకే పార్టీ వీడినట్టు తెలిపారు. పరిటాల శ్రీరామ్ ఇన్చార్జిగా వచ్చిన తరువాత మాకు సరైన న్యాయం జరుగుతుందనే నమ్మకం వచ్చిందని, అందుకే పార్టీ వీడినట్టు తెలిపారు. పార్టీలో కొత్త పాత తేడా లేకుండా అంతా కలసి పని చేయాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరంలో వైసీపీ ఓటమి ఎప్పుడో ఖారైరందని, ఇన్ని రోజులు నియంతలా ఉన్న నాయకులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు.





రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో లీలమహల్ వద్ద ఉన్న సబ్ స్టేషన్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షలు నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం నియోజకవర్గంలో చిగిచెర్ల గ్రామంలో గాలివాన బీభత్సానికి కరెంటు, తాగునీరు లేక మూడు రోజులుగా గ్రామ ప్రజలు అవస్థ పడుతున్న వారికి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ త్రాగునీరు సరఫరా చేశారు.

# రాప్తాడు-ధర్మవరం క్రికెట్ టోర్నమెంట్ కీలక దశకు చేరుకుంది





గత ఆరు రోజులుగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న మ్యాచ్‌లు మండలాల్లో క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి ఉత్సాహంగా పోటీలలో పాల్గొంటున్నాయి. కనగానపల్లి మండలంలో 6వ రోజు మ్యాచ్‌లను ముత్తవకుంట్ల గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత కనగానపల్లి – తగరకుంట జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం కాసేపు మ్యాచ్‌లో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేస్తున్న చిరు ప్రయత్నమే ఈ క్రికెట్ టోర్నమెంట్ అని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. మరోవైపు క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లు పలు మండలాల్లో ఉత్కంఠ భరితంగా సాగాయి. అనంతరం కురుగుంటలో జరిగిన ఫైనల్‌లో ఇటుకలపల్లి జట్టు అద్భుత విజయం సాధించి రాప్తాడు ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని మ్యాచ్‌లకు అర్హత సాధించగా, విజయంలో అద్భుత ప్రదర్శన కనబరిచారు.



పరిగి మండల కేంద్రములో విద్యుత్ కోతలు చార్జీల విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ టి.లక్ష్మిరెడ్డి, వాల్మీకి సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈశ్వర్ జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి శేఖర్ జిల్లా రైతు విభాగం అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, వడ్డెర సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమయ్య, జిల్లా మైనారిటీ కార్యదర్శి అమీర్, మాజీ వైస్ ఎంపిపి చౌడప్ప, మాజీ ఎంపిటిసిలు మోదా రవి, కన్నప్ప, మండల తెలుగుయువత అధ్యక్షుడు వెంకటేష్ టిఎన్‌టియుసి అధ్యక్షుడు వెంకటేష్ క్లస్టర్ ఇంఛార్జిలు ఆనంద్, బాలు టిఎన్‌ఎస్‌ఎఫ్ తేజ టిఎన్‌టియుసి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57,188 కోట్ల భారం



రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ డోన్ పట్టణంలో కరెంట్ ఆఫీస్ నందు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాస్ యాదవ్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, విద్యుత్ కోతలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జగన్ లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57.188 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, మాజీ ఎంపిపి లు,జిల్లా కమిటీ నాయకులు, డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పెరిగిన విద్యుత్ చార్జీలు వేంటనే తగ్గించాలి



నిమ్మనపల్లె మండలం కేంద్రంలోని సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ మండల పార్టీ ఇంచార్జ్ పుర్ర వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాది జెడ్పిటిసిలు రెడ్డప్ప రెడ్డి, మన రత్నం రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జె వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పెరిగిన విద్యుత్ చార్జీలు వేంటనే తగ్గించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు మునిరత్నం ఆర్జే వెంకటేశులు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పాలనలో రైతంగం పూర్తిగా నష్టపోయారని ప్రస్తుతం ఉన్న ఎండాకాలంలో కరెంటు కొరత ఎక్కువగా ఉందని మీటర్లను అమర్చే కార్యక్రమం దారుణమని ఎప్పుడో కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితిలో ప్రజలు ఉన్నారని గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితిని ఎన్నడూ ఎరగలేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం స్థానిక విద్యుత్ శాఖ ఏఈ వసంత కుమార్కు తెలుగు తమ్ముళ్లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మునిరత్నం రెడ్డప్ప రెడ్డి సర్పంచ్ మల్లప్ప కోఆప్షన్ సభ్యులు సుధాకర్ రావు జిల్లా సాధికారిక సమితి కన్వీనర్ లక్ష్మన్న విజయ్ కేశవులు చంద్ర మల్లికార్జున జి శంకర రామచంద్ర ఎస్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీల వేంటనే తగ్గించాలని నిరసన



శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వరంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు వేంటనే తగ్గించాలని సబ్ స్టేషన్ వద్ద నుండి పాదయాత్రగా నడుచుకుంటూ, వినూత్నంగా ఇంటి అవసరాల నిమిత్తం ఉపయోగించే విద్యుత్తు పరికరాలను చేతబట్టి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా డౌన్, డౌన్, అంటూ, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నినాదాలు నిరసన నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ ఏ డీ వినతి పత్రం

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



విధినిర్వహణలో ఉన్నప్పుడు పాముకాటుకి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తుళ్లూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఎరిగినబోయిన పవన్ కుమార్ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.మెరుగైన వైద్యచికిత్సలు అందించి పవన్ ని ప్రాణాపాయం నుంచి కాపాడాలని కోరుతున్నాను

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# ప్రజా సమస్యలపై టిడిపి పోరాటం: రాధాకృష్ణ





మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని బుధవారం తణుకు భోగవల్లి బాపయ్య కమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు వినతిపత్రం రూపంలో ప్రజల దగ్గర నుంచి తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. నియోజవర్గంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను నరసాపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు.

# పెరిగిన విద్యుత్ ఛార్జీలు, కోతలపై టిడిపి వినతిపత్రం



నరసాపురం నియోజవర్గం రాయపేట విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలను. విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ విద్యుత్ శాఖ డీఈ కి వినతి పత్రం అందించారు. నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పొత్తూరి మాట్లాడుతూ కరెంటు కోతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కరెంట్ కోతలు లేవని, నాణ్యమైన విద్యుత్తును అందించే వారన్నారు.

ప్రస్తుతం అమలవుతున్న విచ్చలవిడి కరెంటు కోతలను ఆయన తీవ్రంగా ఖండించారు. పలువురు ముఖ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలను శృంగవరపుకోట నియోజకవర్గం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ రాంప్రసాద్ ముందుగా తన తల్లికి పాదాభివందనాలు చేసి ఆశీర్వదనాలు పొందారు. అనంతరం ఆయన సతీమణి శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు, ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, ఎస్. కోట మండల పార్టీ అధ్యక్షులు జి. ఎస్. నాయుడు, మాజీ ఎంపీటీసీ జీశెట్టి అరుణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర సెక్రెటరీ చెక్కా కిరణ్ కుమార్, ఐటీడీపీ నియోజకవర్గ సెక్రెటరీ అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), తెలుగు యువత ఉపాధ్యక్షులు ముత్యాల నాయుడు (సెల్ నాయుడు), టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టిడిపి విశాఖ పార్లమెంట్ కార్యానిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు గొంప దుర్గా ఉమేష్, టీడీపీ సీనియర్ నాయకులు నిరుజోగి అమ్మతల్లినాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో యువగళం విజయవంతం: మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ఉమ్మడి కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయ వంతంగా ముగిసిందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన వెలుగోడు మండలం వేల్పనూరు లో మీడియాతో మాట్లాడుతూ 40 రోజుల పాటు 14 నియోజకవర్గాల్లో సాగిన యువగళం పాదయాత్రకు బ్రహ్మ రథం పట్టిన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు, ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజవర్గం లో నాలుగు రోజులు సాగిన నారా లోకేష్ బాబు యువ గళం పాదయాత్రలో నిత్యం వేలాదిగా తరలివచ్చి, విజయవంతం చేసినందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 26న హుస్సేనగరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెదకూరపాడు హుస్సేన్ నగరం గ్రామంలో మే 26న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని మాగులూరు ఫౌండేషన్ అధినేత భాను ప్రకాష్ తెలిపారు. ఈ ఆవిష్కరణకు మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ హాజరుకానున్నారని బుధవారం తెలిపారు. మండల టీడీపీ నాయకులు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్తిమల రమేష్, కృష్ణారావు, వడ్లమూడి అప్పారావు, కిరణ్, హరిబాబు పాల్గొన్నారు.

# తిక్కారెడ్డి అంబులెన్స్ ఉచిత సర్వీస్‌ను ప్రారంభం



మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అంబులెన్స్ ఉచిత సర్వీస్ ను బుధవారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తిక్కారెడ్డి ప్రారంభించారు. పేదలకు సహాయం చేయాలన్న సంకల్పంతో టీడీపీ నేత తిక్కారెడ్డి ఉచిత అంబులెన్స్ సర్వీసులను ఏర్పాటు చేసి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ నాయకులు మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు, చిట్టికాటి నరసన్న, ఎస్సీ సెల్ నాయకులు నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి: టీడీపీ



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి సబ్ స్టేషన్ వద్ద బుధవారం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు టీడీపీ నాయకులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## విద్యుత్ సంక్షోభ ఘనత జగన్‌దే

రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఘనత నూటికి నూరు శాతం సీఎం జగన్ దే అనడంలో ఎటువంటి సందేహం లేదు. చంద్రబాబు ఎంతో ముందు చూపుతో సోలార్, విండ్ ,వాటితోపాటు థర్మల్ పవర్ ప్రాజెక్టులను బలోపేతం చేసి దేశంలోని విద్యుత్ ఉత్పాదనలో ఏపీని మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దారు. కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కేవలం మూడేళ్లలోనే తన అనాలోచిత, కక్ష సాధింపు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసి ప్రజలు భరించ లేని విధంగా భారం మోపారనడంలో ఎటువంటి ఆ వాస్తవికత లేదనే చెప్పాలి. ఏ దేశంలో లేదా రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాలను తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గౌరవించి కొనసాగించవలసిన బాధ్యత తీసుకుంటాయి, తీసుకోవాలి కూడా. జగన్ మాత్రం టీడిపి చేసుకున్న విద్యుత్ ఒప్పందా లను అమలు చేయకుండా రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి కారకుడ య్యాడు. టీడిపి హయంలో చేసుకున్న ఒప్పందాల ప్రకారం విద్యుత్తు కొనుగోలు చేయకుండా విండ్, సోలార్ పవర్ ఉత్పత్తిని నీరుగార్చి బయట నుంచి అధిక ధరలకు విద్యుత్ కొంటూ ఆ భారాన్ని ప్రజలపై రుద్ది నా నా యాతనలకు గురి చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తుందంటూ విద్యుత్ కంపెనీలు కోర్టులను ఆశ్రయించడంతో చివరికి వాటికి కూడా ప్రభుత్వం డబ్బులు చెల్లించవలసి వచ్చింది. ఆ రకంగా కూడా ప్రజలపై మరో భారం పడినట్టే భావించాలి. ఈ వ్యవహారంలో జగన్ ప్రభుత్వం ఒక యూనిట్ విద్యుత్తు కొంటే దానికి రెండుసార్లు డబ్బులు చెల్లించవలసిన పరిస్థితి దాపరిచింది. మూడేళ్లలో జగన్ రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసి తాను చేసిన తప్పులకు ప్రజలకు శిక్ష పడేటట్టు చేశారన్న అపవాదులు ఏమాత్రం అబద్ధం కానే కాదు. హిందూజా సంస్థ చేస్తుంటే దానిని కాదని ప్రభుత్వం బయట నుంచి కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. హిందూజ సంస్థ తక్కువ సరఫరా చేస్తుంటే ఎక్కువ పెట్టి బయట నుంచి ఎందుకు కొంటున్నారని ఆ సంస్థ నుంచి విద్యుత్ కొన్న, కొనక పోయిన డబ్బులు చెల్లించాల్సిందేనని కోర్టు ఆదేశించింది. భవిష్యత్తులో ఈ భారం మరింత పెరిగే అవకాశం ఉంది. మిగులు విద్యుత్ ఉన్న ఉత్పత్తి చేసేలా సంస్థలను తీర్చిదిద్దితే వాటిని కాదని కేవలం కమిషన్ల కోసం బయట నుంచి విద్యుత్ని కొనుగోలు చేస్తున్నారనడంలో సందేహం లేదు. సరైన నిల్వలు లేకుండా థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిర్వీర్యం చేశారు. బొగ్గు కొనుగోళ్లలో అనేక అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుంటే దానిని వద్దనుకొని బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు విద్యుత్తును కొంటున్నారంటే దాని అర్థం ఏమిటో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. గత మూడున్నర ఏళ్లలో బహిరంగ మార్కెట్లో ఏపీ ప్రభుత్వం రూ. 12 వేల కోట్ల విలువైన విద్యుత్ ను కొనుగోలు చేసింది.ఆ భారమంతా ప్రజలపైనే పడింది. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలను నష్టాలలోకి నెట్టేశారు. ఇవేమి అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు కాదని దాన్ని వెనక స్వలాభం ఉందని చెప్పక తప్పదు.

# భారీ స్కామ్‌కు తెరలేపిన జగన్‌రెడ్డి



మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన వచ్చిన తర్వాత మూడు విద్యుత్ డిస్కంల పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోలు, నిర్వహణ, స్మార్ట్ మీటర్ల కొనుగోలులో భారీ స్కాం జరిగింది. ఈ స్కాం కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడమే గాక ప్రజలపై పెనుభారం పడుతోందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ మూడు డిస్కంలకు కలిపి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.78 వేల కోట్లు చెల్లించాలి. ఇప్పుడు అగ్రికల్చర్ అండ్ డొమస్టిక్ స్మార్ట్ మీటర్ల పేరుతో మరో రూ.29 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డి బినామీ అయిన షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి కాంట్రాక్టులు అడ్డగోలుగా కట్టబెట్టి దోచిపెట్టడానికి హద్దులు దాటి వ్యవహరించారు. వ్యవసాయంలో కీలకమైన ట్రాన్స్ ఫార్మర్ల సరఫరాలో ఆలస్యం జరిగితే రైతులు ఇబ్బందులు పడుతారు. ఈ క్రమంలో సరఫరాలో కాంట్రాక్టర్ ఆలస్యం చేస్తే జరిమానా విధించేవారు. గత ప్రభుత్వ హయాంలో రూ.500 కోట్ల పెనాల్టీ విధించారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఒక్క షిరిడీ సాయి కంపెనీపైనే పెనాల్టీలను రద్దు చేయడంతో పాటు ట్రాన్స్ ఫార్మర్ రేట్లను అడ్డుఅదుపూ లేకుండా పెంచేశారు. 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.58.569 ఉంటే రూ.1.78.800 కి పెంచారు. 63 కేవీని రూ.89 వేలు నుంచి రూ.2.54 లక్షలకు, 160కేవీని రూ.2 లక్షలు నుంచి రూ.5.69 లక్షలకు, 315 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను రూ. 5.71 లక్షల నుండి రూ.16.75 లక్షలకు పెంచారు. ఇలా అడ్డగోలుగా ట్రాన్స్ ఫార్మర్ల ధరలు పెంచి సరఫరా కాంట్రాక్టును ఏకఛత్రాధిపత్యంగా షిరిడీ సాయి చేతిలో పెట్టారు. గతంలో నాలుగు కంపెనీలు ట్రాన్స్ ఫార్మర్లను సరఫరా చేయగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క షిరిడీ సాయి సంస్థకే ఆ అవకాశం ఇచ్చారు. ట్రాన్స్ ఫార్మర్ల తరహాలోనే ఇప్పుడు స్మార్ట్ మీటర్ల విషయంలోనూ భారీ స్కామ్ కు తెరలేపారు. ఈ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టులకు సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా మూడు డిస్కంల సీఎండీలను కోరితే స్పందించలేదు. నేను విద్యుత్ శాఖ కార్యదర్శిని సంప్రదించించిన తర్వాత ఒక్క ఈపీడీసీఎల్ అధికారులు కొంత సమాచారం పంపారు. బిడ్డింగ్ లో రెండు సంస్థలే పాల్గొన్నాయని, 2.58 లక్షల అగ్రికల్చర్ సర్వీసులకు పెట్టాల్సిన ఒక్కో మీటరుకు షిరిడీ సాయి సంస్థ రూ.23.647కి, అదానీ కంపెనీ రూ.24.300కి కోట్ చేశాయని పేర్కొన్నారు. అదానీ కంటే షిరిడీ సాయిసంస్థ నామమాత్రంగా రూ.600 తక్కువకు కోట్ చేయడం వెనుక భారీ స్కామ్ దాగివుంది. తిరుపతి, విజయవాడలోని సీఎండీలు ఇంకా స్పందించలేదు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ పరిధిలో మేం సేకరించిన సమాచారం ప్రకారం ఒక్కో మీటరుకు మెయింటెనెన్స్ తో కలిపి రూ.36.975 గా నిర్ణయించారు. ఇంట్లో మీటర్ రీడింగ్ కు నెలకు రూ.153, ఏడాదికి రూ.1840 వినియోగదారుడు అదనంగా భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాణిజ్య, పరిశ్రమ కనెక్షన్లకు నెలకు రూ.241.90 ఏడాదికి రూ.2.903 చెల్లించాల్సిన పరిస్థితి తెచ్చారు. ప్రస్తుతం మీటర్ రీడింగ్ రూ. 5.30 పైసలు ఖర్చు అవుతుండగా దానిని రూ.153కి పెంచబోతున్నారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ అయిన షిరిడీ సాయికి స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు దక్కినందుకు ప్రజలపై పడుతున్న భారమిది. తమ్ముడి కళ్లలో ఆనందం చూడటానికే ఈ భారీ స్కామ్ కు జగన్ రెడ్డి తెరలేపారు. ఆర్టీఐ ద్వారా సమాచారం పొందడం ప్రతి భారతీయ పౌరుడి హక్కు. ఈ విషయంలో ఎనర్జీ సెక్రటరీ విజయానంద్ ఆదేశాలకే దిక్కులేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి. మీటర్ల టెండర్ల విషయంలో భారీ స్కామ్ జరగబట్టే మొత్తం వివరాలను బయటపెట్టేందుకు అధికారులు జంకుతున్నారు. ఈ కాంట్రాక్టల కేటాయింపు డీల్ మొత్తం కడపలోని షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ కార్యాలయంలోనే జరిగింది. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ ఆధ్వర్యంలో షిరిడీ సాయి ఆఫీసులో సమీక్షలు నిర్వహించి కాంట్రాక్టును వారికి సెటిల్ చేశారు. పక్కా సమాచారంతో మేం ఈ విషయం చెబుతున్నాం. గూగుల్ టేక్ అవుట్ తీస్తే అవినాష్ రెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ, అధికారులు, షిరిడీ సాయి ఎండీ విశ్వేశ్వరరెడ్డిల సమావేశాల గుట్టు మొత్తం బయటపడుతుంది. సీబీఐ విచారణ జరిగితేనే ఈ కుంభకోణం మొత్తం వెలుగులోకి వస్తుంది. ఈ కుంభకోణం ద్వారా చేతులు మారిన డబ్బు, నేరయుమమైన ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో నేరస్తులైన పొలిటికల్ లీడర్ల చేతుల్లోకి పోయిన విషయం సీబీఐ కూపీ లాగితేనే తేలుతోంది. ఈ డబ్బంతా అవినాష్ రెడ్డి చేతుల్లోకి ఎలా చేరింది..ఆయన దగ్గర నుంచి ఎవరెవరికి చెల్లించారు. ఎందుకు చెల్లించారు. ప్రధానంగా క్రిమినల్స్ కు ఎందుకు చెల్లింపులు జరిగాయనే విషయం బయటకు రావాలంటే సీబీఐ విచారణతోనే సాధ్యం. ఢిల్లీలో లిక్కర్ స్కామ్ పై నెలల తరబడి విచారణ సాగిస్తూ అరెస్టుల మీద అరెస్టులు చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఏపీలో రైతులు, ప్రజలను ముంచే భారీ కుంభకోణం కనిపించడం లేదా ఇప్పటికే డిస్కమ్ లకు రూ.74 వేలు కోట్లు ఉండగా, మళ్లీ ఇప్పుడు రూ.29 వేల కోట్లు భారం వేస్తున్నారు.ఈ అప్పుల భారం ఎవరు భరించాలి. రాజస్థాన్ లో ఒక్కో మీటర్ ను మెయింటెనెన్స్ తో కలిపి రూ.7.945కి ఛండీగర్ లో రూ.9.710గా ఉంటే ఇక్కడ ఎందుకు ఇంత భారం మోపుతున్నారు. ఏపీని జగన్ రెడ్డి ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా భావిస్తున్నారా..రాష్ట్ర ప్రజందరూ మీ కింద బానిసలా..మీరు స్వార్థంతో తీసుకునే నిర్ణయాలకు పడే భారాన్ని ప్రజలు మోయాలా తమ్ముడి కళ్లల్లో ఆనందం చూడటానికి విద్యుత్ శాఖను తాకట్టుపెట్టేస్తారా..ఏం చేసినా చెల్లుతుందనే భావనలో జగన్ రెడ్డి ఉన్నారు. అన్నపూర్ణలాంటి ఏపీని అప్పులకుప్పగా మార్చారు. ఎంత పెద్ద కుంభకోణం జరగకపోతే ఆర్టీఐ ద్వారా కోరినా సమాచారం ఇవ్వకుండా దాచిపెడుతున్నారు. ఇన్ని దుర్మార్గాలు జరుగుతుంటే విద్యుత్ శాఖ కార్యదర్శి విజయానంద్ ఏం చేస్తున్నారు. మేం సీఎండీల తాత సొత్తు అడగడం లేదు.. వారి కుటుంబాలకు వచ్చిన కట్నాలు, చెల్లించిన కట్నాల విశేషాలు తెలుసుకోవాలను కోవడం లేదు.ప్రజలకు సంబంధించిన సమాచారం కోరితే ఇవ్వరా. ఈ విషయంలో న్యాయపరంగా ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం..మా శాయ శక్తులా పోరాటం సాగించి తాడోపేడో తేల్చుకుంటాం. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ వెంటనే స్పందించి ఈ స్కామ్ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నుంచి బయటపడటానికి ఈ డబ్బంతా ఎక్కడ ఎవరికి చేరిందో కూడా తేలాల్సి వుంది. ఐదు కోట్ల ఆంధ్రుల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రబు త్వ విచారణ జరిపి ఈ స్కామ్ ద్వారా పడే భారం నుంచి విముక్తుల్ని చేయాలి."

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

టిడిపి హయాంలో ఒక్కసారి అయినా విద్యుత్ చార్జీలు పెంచకుండా, గతంలో విద్యుత్తు లోటుతో రాష్ట్ర విభజన జరిగితే ఆయన ఆలోచన శక్తి చేత నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు 24 గంటల కరెంటును అందించిన ఘనత చంద్రబాబుదే. - బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే



## పల్లె రఘునాథ్ రెడ్డి ని విమర్శించే అంత స్థాయి నీకు లేదు



మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ నేతనని చెప్పుకుంటున్న పేదరాస సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీడీపి నాయకులు గంగాధర్ ఖండించారు. గత ఎన్నికల్లో వైసిపి విజయానికి పనిచేసే అప్పుడు ప్యాకేజీ కోసం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై అబాండాలు వేస్తున్న పెదరాసు సుబ్రహ్మణ్యం ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి అన్నారు. నియోజకవర్గంలో టిడిపికి పెద్దదిక్కుగా పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై నిందారోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. పార్టీని బలోపేతం చేస్తానంటున్న సుబ్రహ్మణ్యం పార్టీనీ బలహీనపరిచేలా బహిరంగ సమావేశాలు పెట్టి ఇలా మాట్లాడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి ని విమర్శించే అంత స్థాయి నీకు లేదన్న విషయం గుర్తుంచుకోవాలని, ఇలాంటివి పునరావృతం చేస్తే భౌతిక దాడులు తప్పవని హెచ్చరించారు.

## యువగళంను విజయవంతం చేద్దాం



కడప జిల్లాలో జరగనున్న యువగళం పాదయాత్రను టీడీపీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేద్దామని ముస్లిం మైనార్టీ కడప జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా అన్నారు. యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లాలో జమ్మలమడుగు నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామానికి చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ కు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్తా యువగళం పాదయాత్ర కడప జిల్లాలో విజయవంతం చేసేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు.

## టిడ్కో గృహాలను పేద ప్రజలకు పంచండి



నంద్యాల పట్టణంలోని వైయస్‌నగర్ లో ఉన్న టిడ్కో గృహాలను నంద్యాల పేద ప్రజలకు పంచాలని టిడిపి కార్యాలయంలో కౌన్సిలర్ నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదివేల టిడ్కో గృహాలను టీడిపి అధికారంలో ఉన్నప్పుడు నిర్మించినవేని అన్నారు. వాటిని పంచకుండా వైసిపి నాయకులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని విమర్శించే హక్కు ఎవరికి లేదన్నారు లేదని అన్నారు. భూమా బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గృహాలను 90 శాతం పూర్తి చేశారన్నారు.

## విద్యుత్ సమస్యలపై టీడీపి నిరసన ర్యాలీ



అప్రకటిత విద్యుత్ కోతలు, ట్రూ అప్ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడం, వ్యవసాయ మోటార్ లకు విద్యుత్ మీటర్లు బిగించడం వంటి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ గరుగుబిల్లి మండల టీడీపీ అధ్యక్షులు అక్కెన మధుసూదనరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందనాయుడు, ఎంపీటీసీ సింహాచలం తదితర నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి మన్నవ మోహనకృష్ణ సేవలు ప్రశంసనీయం



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దెబ్బకు అధికారపార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, 2024లో జరిగే ఎన్నికల్లో పెనుమార్పులు చోటుచేసుకోవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఆయన నారా లోకేష్‌తో కలిసి నడిచి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా టీడిపి బలోపేతానికై తాను తీసుకుంటున్న చర్యలు, చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను లోకేష్‌కు వివరించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ టీడిపిని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలబడటం అభినందనీయమని, మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవలు, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని లోకేష్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## అరచేతిలో వైకుంఠం. .. అభివృద్ధి శూన్యం



వైసిపి ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తుంది తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ఆరోపించారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం మండలం, రావిళ్లవారి పంచాయితీ, ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుంటి సాకులు చూపించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు నిలిపివేయడమే కాకుండా అధిక ధరలతో ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. గృహ నిర్మాణ బిల్లులో అధికార పార్టీ నేతలు చేతి వాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే అధికార వైసిపి తీరుపై ప్రజలు విసిగిపోయారని తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ప్రజల గొంతు నొక్కడం సిగ్గుచేటు: ధూళిపాళ్ల



అక్రమ అరెస్టులు ఆంక్షలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటం, ప్రజల గొంతు నొక్కటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. తమ హక్కులను ఆకాంక్షల సాధనకు శాంతియుతంగా నిరసనను తెలియజేయటం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా నిరంకుశ రాచరిక పాలనలో ఉన్నామా? అని ప్రశ్నించారు. తుళ్ళూరులో ఆర్5 జోన్ అంశం మీద నిరసన చేస్తున్న దీక్షా శిబిరం వద్ద పోలీసుల ఓవరాక్షన్ సరికాదన్నారు. అక్రమ అరెస్టులు ఆంక్షలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటం ప్రజల గొంతు నొక్కటం సిగ్గుచేటన్నారు. మహిళలు, వృద్ధులు, రైతుల పట్ల పోలీసుల దాష్టీకాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

## ఇప్పటి వరకు చేసింది ఏమి లేదు: పులివర్తి సుధారెడ్డి



వైసీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు మండలానికి చేసింది ఏమి లేదని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆమె యర్రావారిపాళెం మండలం, కోటకాటపల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మీడియాతో మాట్లాడారు. " మా సమస్యలు చెప్పుకోవాలని మా గ్రామానికి రావాలని వైసీపీ వాళ్లే ఫోన్ చేసి ఆహ్వానిస్తున్నారు. ఇకనైనా చిన్న చిన్న పనులు చేయారని గత నెల నుంచి ఎమ్మెల్యేకి చెపుతూనే ఉన్నాను. ప్రతి రోజు ప్రతి గ్రామం తిరుగుతాను. మా నాయకులు దగ్గర కాకుండా ప్రజల దగ్గర సమస్యలు చెప్పిస్తున్నాను. ప్రతి పల్లె, ప్రతి వీధి, ప్రతి చోట సమస్యలు ఉన్నాయి. ప్రజల సమక్షంలో సమస్యలపై ఇద్దరం చర్చించుకోవాల్సిందే. రోజు నేను చెప్పడం, మీరు కాగితాల లెక్కలు పంపించడం వృథా ప్రజల ఏం చెప్పి ఓట్లు వేయించుకున్నారో ఇక ప్రజలకు సమాధానం చెప్పాలి", అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## జాతీయం



రాష్ట్రపతి పదవిని కేంద్రం అవమానిస్తోంది. కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ముర్మును ఆహ్వానించకపోవడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. పార్లమెంట్‌ను ఇగో అనే ఇటుకులతో రాజ్యాంగ విలువలతో నిర్మించాలి. - రాహుల్ గాంధీ

# పార్లమెంట్ ప్రారంభానికి ప్రతిపక్షం దూరం

### మోదీ కాదు, ముర్ముతో ప్రారంభింపజేయాలి

### నిర్ణయంలోగానీ, నిర్మాణ సమయంలోగానీ మా పాత్ర లేదు

### కాంగ్రెస్ సహా 19 పార్టీలు నిర్ణయం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేత నూతన పార్లమెంట్ భవన ప్రారంభింపజేయడాన్ని విపక్షం యావత్తు పూర్తి వ్యతిరేకత వ్యక్తంచేస్తోంది. నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవం దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాముఖ్యమున్న సందర్భమని, అందువల్ల దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి చేత ఈ నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభింపజేయాలని మొత్తం 19 విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. తమ మాట ఏ మాత్రం ఖాతరు చేయకుండా ప్రధాని మోదీ చేత ప్రారంభింపజేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని బహిష్కరించాలని ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్, వామపక్షాలు, టీఎంసీ సహా 19 ప్రతిపక్ష పార్టీలు సమిష్టిగా ప్రకటించాయి. దీనిని అవమానపరిచే వివక్ష పూర్వకమైన చర్యగా ప్రతిపక్ష నేతలు అభివర్ణించారు. పార్లమెంటరీ వ్యవస్థకు అధ్యక్షుని ఉన్నత పదవని, అటువంటి రాష్ట్రపతిని విస్మరించి ఇలా ప్రధానిచేత ప్రారంభింపచేయాలనుకోవడం దురదృష్టకరమని వారు వ్యాఖ్యానించారు. పార్లమెంటు



భవన ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన సందర్భమని, ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బెదిరిస్తోందని తాము విశ్వసిస్తున్నప్పటికీ, కొత్త పార్లమెంటును నిర్మించిన 'నిరంకుశ పద్ధతి'ని తాము అంగీకరించనప్పటికీ, తాము బహిష్కరణ ద్వారా ఎదురయ్యే పరిణామాలను ఎదుర్కొంటామని విపక్ష నేతలంతా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. తమ మధ్య విభేదాలను ఈ సందర్భంలో గుర్తుచేసుకోవడం సరికాదని భావించి ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఏకతాటిపైకి వచ్చామని వారు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును పూర్తిగా విస్మరించి కొత్త పార్లమెంటు ప్రారంభించాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం రాష్ట్రపతిని అవమానించడమే గాక ఇది ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడిగానే భావించాలని యావత్తు ప్రతిపక్షం ధ్వజమెత్తింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, జనతాదళ్ (యునైటెడ్), ఆప్, సీపీఎం, సీపీఐ, ఎస్పీ, ఎన్సీపీ, ఎస్ఎస్ (యుబిటి),ఆర్‌జేడీ, ఐయుఎంఎల్, జెఎంఎం, ఎన్సీ, కేసీ(ఎం), ఆర్ఎస్పీ, వీసీకే, ఎండీఎంకే, ఆర్ఎల్‌డీ నేతలు ఉమ్మడి ప్రకటనపై సంతకాలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆహ్వానం మేరకు మే 28న కొత్త పార్లమెంట్ భవనాన్ని మోదీ ప్రారంభించనున్నారు. రాష్ట్రపతి భారతదేశంలోని దేశాధినేత మాత్రమే కాదు, ఆమె పార్లమెంటును పిలిపించడం, ప్రోరోగ్ చేయడం, ప్రసంగిస్తున్నప్పుడు పార్లమెంటులో అంతర్భాగమని కూడా ప్రతిపక్ష పార్టీలు గుర్తించాయి. 'సంక్షిప్తంగా అధ్యక్షుడు లేకుండా పార్లమెంటు పనిచేయదు. అయితే ఆమె లేకుండానే కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని ప్రధాని నిర్ణయించారు. ఈ గౌరవప్రదమైన చర్య రాష్ట్రపతి ఉన్నత పదవిని అవమానిస్తుంది. రాజ్యాంగస్ఫూర్తిని ఉల్లంఘిస్తుంది. ఇది దేశం తన మొదటి మహిళా ఆదివాసీ ప్రెసిడెంట్‌గా జరుపుకున్న చేరిక స్ఫూర్తిని దెబ్బతీస్తుంది" అని పార్టీలు పేర్కొన్నాయి. కొత్త పార్లమెంటు భవనం శతాబ్దానికి ఒకసారి సంభవించిన మహమ్మారి సమయంలో భారతదేశ ప్రజలు లేదా ఎంపీలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా చాలా ఖర్చుతో నిర్మించారని, వారి కోసం దీనిని నిర్మిస్తున్నారని వారు తెలిపారు. రైతుల నిరసనలు, కోవిడ్-19 మహమ్మారి, లాక్‌డౌన్ కారణంగా ఆర్థిక సంక్షోభం మధ్య 2020 డిసెంబర్‌లో మోదీ భవనానికి శంకుస్థాపన చేసే వేడుకను ప్రతిపక్ష పార్టీలు బహిష్కరించాయి.

## కొత్త పార్లమెంట్‌లో చారిత్రక 'సెంగోల్' రాజదండం: అమిత్ షా

బ్రిటిష్ వారి నుంచి అధికార మార్పిడికి ప్రాతినిధ్యం వహించేందుకు ప్రప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తమిళనాడుకు చెందిన 'సెంగోల్' చారిత్రక రాజదండాన్ని అందుకున్నారు. అలహాబాద్‌లోని మ్యూజియంలో దీన్ని ఉంచాతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం చెప్పారు. ఇన్‌స్టాలేషన్ ఉద్దేశం అప్పుడు ఇప్పుడు కూడా స్పష్టంగా ఉందని షా అన్నారు. అధికార మార్పిడి అనేది కేవలం కరచాలనం లేదా పత్రంపై సంతకం చేయడం కాదని, ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక సంప్రదాయాలతో ముడిపడి ఉండాలని ఆయన అన్నారు.

## సంజయ్ సింగ్ అనుచరుల ఇళ్లపై ఈడీ దాడి

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సహాయకుల కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం దాడులు జరిపింది. ఢిల్లీలోని విఠల్ భాయ్ పటేల్ హౌస్‌లోని సర్వేష్ మిశ్రా ఆవరణలో ఈడీ దాడులు నిర్వహించిందని సంజయ్ సింగ్ ట్వీట్ చేశారు. తాజా సమాచారం ప్రకారం మద్యం కుంభకోణంలో ఢిల్లీలోని ఆరు చోట్ల ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. అజిత్ త్యాగి, సర్వేష్ మిశ్రా, పునీత్ త్యాగి, అమిత్ గోయల్ నివాసాల్లో బుధవారం సోదాలు జరిగాయి. గుర్గావ్‌లోని బడ్డీ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అమిత్ అరోరా, వ్యాపారవేత్త దినేష్ అరోరా సిసోడియాకు సన్నిహిత సహచరులని సీబీఐ తెలిపింది.

ఢిల్లీ లిక్కర్ పాలసీ రద్దు చేసినప్పటి నుంచి చాలామంది సీనియర్ ఆప్ నాయకులు, వారి సన్నిహితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ దాడులు చేస్తోంది. డిప్యూటీ సీఎం ఇంటితో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు సోదాలు నిర్వహించాయి.



## కర్ణాటక అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఖదెర్

కర్ణాటక శాసనసభ కొత్త స్పీకర్‌గా మాజీ మంత్రి, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన యుటీ ఖదెర్ బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో స్పీకర్‌గా ఒక ముస్లిం నేత ఎన్నిక కావడం ఇదే ప్రథమం. 53 ఏళ్ల ఖదిర్ పేరును ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రతిపాదించగా, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమర్ధించారు. స్పీకర్ పదవికి ఇంకెవరూ పోటీలో లేకపోవడంతో సభ ఏకగ్రీవంగా ఖదెర్‌ను ఎన్నుకున్నట్టు ప్రొటెం స్పీకర్ ఆర్‌వీ దేశ్‌పాండే ప్రకటించారు. ఖదెర్ గత అసెంబ్లీలో కాంగ్రెస్ విపక్ష నేతగా కూడా వ్యవహరించారు.

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తొలి క్యాబినెట్ సమావేశంలో ప్రొటెం స్పీకర్‌గా దేశ్‌పాండేను ఎన్నుకున్నారు. 22వ తేదీ నుంచి మూడు రోజుల అసెంబ్లీ సమావేశాలకు పిలుపునిచ్చారు. తొలిరోజు సమావేశాల్లో సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివరకుమార్‌లు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరితో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఎన్నిక జరుపుతామని ప్రకటించిన సిద్ధరామయ్య, అందుకు తగినట్టుగానే ఖదిర్ పేరును స్పీకర్‌గా ప్రకటించడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఉరుములు, మెరుపులతో భారీవర్ష సూచన



దేశంలో పలుచోట్ల కురుస్తున్న భారీవర్షాలతో మండుతున్న వేడి నుంచి ఉపశమనం లభించింది. ఉత్తర, తూర్పు, దక్షిణ భారతదేశంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయని భారత వాతావరణశాఖ ప్రకటించింది. బుధవారం నుంచి ఢిల్లీ, వాయువ్య భారతదేశంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం తెలిపింది. వాయువ్య భారతంలో గురువారం వరకు ఉరుములు, మెరుపులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో వచ్చే ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మే 26, 27 తేదీల్లో కేరళలోని పతనంతిట్ట, ఇడుక్కి జిల్లాల్లో ఐఎండీ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది.రుతుపవనాలకు ముందు వర్షాల కారణంగా కర్ణాటకలో 52 మంది మరణించారు.

## పాస్‌పోర్టు కోసం.. కోర్టుకెళ్లిన రాహుల్ గాంధీ



మరికొద్ది రోజుల్లో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొత్త పాస్‌పోర్టు కోసం కోర్టును ఆశ్రయించారు. 'సాధారణ పాస్‌పోర్టు'ను పొందేందుకు నిరభ్యంతర పత్రాన్ని ఇవ్వాలంటూ బుధవారం ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మే 26 (శుక్రవారం)న విచారణ జరపనున్నట్లు న్యాయస్థానం తెలిపింది.

'మోదీ ఇంటిపేరు' వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడటంతో రాహుల్‌పై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయ్యింది. ఫలితంగా రాహుల్ తన దౌత్య పాస్‌పోర్టు సహా అన్ని రకాల ప్రయాణ పత్రాలను సంబంధిత అధికారులు సమర్పించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

కోవిడ్ - 19 ముగింపు కాదు. దాని కంటే ప్రాణాంతకమైన, ప్రమాదకరమైన మహమ్మారి కోసం ప్రపంచం సిద్ధంగా ఉండాలి. ఈ మహమ్మారి మనకొక గుణపాఠం నేర్పింది. మనల్ని ఘోరంగా దెబ్బతిసింది. భవిష్యత్తులో చాలా జాగ్రత్తగా ఉండాలి.
- టెడ్రోస్, డబ్ల్యూహెచ్‌వో



# తిరుగుబాటుదారుల పలాయనం

### ఘర్షణలో 70 మంది హతం
### బెల్గోరోడ్ చొరబాటుపై రష్యా వివరణ

రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలో దాడులు చేసేందుకు ఉక్రెయిన్ నుంచి సరిహద్దు దాటి వచ్చిన సాయుధ తిరుగుబాటుదారులు ఓడిపోయారని మాస్కో పేర్కొంది. రష్యా దండయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి అత్యంత ముఖ్యమైన క్రాస్ బోర్డర్ దాడుల్లో షెల్‌ఫైర్‌కు గురైన తరువాత సరిహద్దు సమీపంలోని గ్రామాలు ఖాళీ చేయబడ్డాయి. దాడి చేసిన 70 మంది మరణించారని రష్యా చెబుతోంది. ఇది ఉక్రెయిన్ ప్రేరేపిత దాడేనని రష్యా ఘుంటా బజాయించి చెబుతోంది. అయితే ఈ దాడులతో తమ ప్రమేయం లేదని ఉక్రెయిన్ స్పష్టంచేసింది. ఈ దాడుల వెనక తామే ఉన్నామని రెండు రష్యన్ పారామిలిటరీ గ్రూపులు చెబుతున్నాయి.

సోమవారం నాటి దాడి మాస్కో తీవ్రవాద నిరోధక చర్యను ప్రకటించడానికి దారితీసింది. కమ్యూనికేషన్లు, ప్రజల



కదలికలను అణిచివేసేందుకు అధికారులకు ప్రత్యేక అధికారాలిచ్చింది. చర్యలను మంగళవారం మధ్యాహ్నం ఎత్తివేశారు. అయితే రష్యన్ గడ్డపై జరిగే దాడుల వల్ల భవిష్యత్తు పరిణామాలపై నాటో నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే ఈ దాడులు కైవ్‌కు సంతోషాన్ని మిగుల్చుతోంది.

ఫిరంగిదళాల వైమానిక దాడుల్లో ఉక్రెయిన్ ఉగ్రవాదులని వర్ణించిన డజన్ల కొద్దీమందిని చంపడంతో పాటు మిగిలిన యోధులను తిరిగి ఉక్రెయిన్ సరిహద్దుకు పంపించివేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ దాడులకు పాల్పడివారు రష్యన్లేనని ఉక్రెయిన్ అధికారులు గట్టిగా చెబుతున్నారు. లిబర్టీ ఆఫ్ రష్యా లెజియన్, రష్యన్ వాలంటీర్ కార్ప్స్ అని పిలిచే రష్యన్ సమూహాలే ఇందుకు కారణమని ఉక్రెయిన్ చెబుతోంది. వారు రష్యాలో రాజకీయ పాలన మార్చాలనుకునే రష్యన దేశభక్తులని ఉక్రెయిన్ డిప్యూటీ రక్షణ మంత్రి హన్నా మలియార్ ఉక్రెయిన్ టీవీకి చెప్పారు. లిబర్టీ ఆఫ్ రష్యా లెజియన్ సోమవారం ట్విట్టర్‌లో సరిహద్దు పట్టణమైన కొజింకాను పూర్తిగా విముక్తి చేశామని, దాని యూనిట్లు మరింత తూర్పున ఉన్న గ్రేవోరాన్ పట్టణం వరకు చేరుకున్నాయని పేర్కొంది. బెల్గోరోడ్ ప్రాంతాన్ని విడిపించేందుకు తాము కొనసాగుతున్నామని, రష్యా సాయుధ బలగాలు తమను ఎదుర్కోలేవని ఆ బృందం తెలిపింది. రష్యన్ ఫెడరేషన్‌తో సరిహద్దుల్లో సైనిక రహిత జోన్‌ను కల్పిస్తున్నామని, ఫలితంగా ఉక్రెయిన్‌పై రష్యా కాల్పులకు తెతదలేదని రెండు పారా మిలిటరీ గ్రూపులు ప్రకటించాయి.

## సూడాన్‌లో కాల్పుల విరమణ ఉన్నా ఆగని పోరు



సోమవారం నుంచి వారం రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చినప్పటికీ సూడాన్ రాజధానిలో పోరాటం కొనసాగుతోంది. గత నెలలో వివాదం చెలరేగినప్పటి నుంచి ఇప్పటికి ఏడుసార్లు కాల్పుల విరమణ నిర్ణయాలు జరిగాయి. కానీ అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌కు చెందిన వాహనాలు ఖార్టూమ్‌లోని అల్-సిటీన్ (అరవై) రహదారిపై గస్తీ తిరుగుతున& దృశ్యాలు మంగళవారం కనిపించాయి. సూడాన్ రాజధాని ఖార్టూమ్‌లో ఫిరంగి కాల్పులు, నగరంపై ఫైటర్-జెట్ విమానాలు, కొన్ని ప్రాంతాల్లో వీధి పోరాటాలు కొనసాగుతున్నాయని ప్రత్యక్ష సాక్షులు నివేదించారు. వారం రోజుల కాల్పుల విరమణ అస్థిరంగా ప్రారంభమైంది. తూర్పు ఖార్టూమ్‌లో భారీ బాంబు పేలుడు వినిపించింది. ఖార్టూమ్ జంట నగరాలైన ఓమ్‌దుర్మాన్, ఖార్టూమ్ నార్త్‌ల్లో ప్రజలు కాల్పుల శబ్దాలు విన్నామని చెప్పారు. సైన్యం, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య ఐదు వారాల భీకర యుద్ధాల తరువాత సోమవారం రాత్రి 9:45 నుంచి ఏడు రోజుల సంధికి అంగీకరించాయి. కాల్పుల విరమణ అమల్లోకి రావడానికి కొన్ని గంటల ముందు, సుడాన్ సైన్యం దాని పారామిలిటరీ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా కార్టూమ్ అంతటా భారీ వైమానిక దాడులు నిర్వహించింది. కాల్పుల విరమణను పర్యవేక్షించేందుకు సౌదీ అరేబియా, యుఎస్‌కు చెందిన ప్రతినిధులతో యంత్రాగాన్ని ఏర్పాటుచేశారు.

## మోదీ మాయాజాలం : బైడెన్ విందుకు అనూహ్య స్పందన

అమెరికాలో ప్రధాని నరేంద్ర మోదీ మాయాజాలం అంతాఇంతాకాదు. వచ్చేనెలలో ఆయన పర్యటన సందర్భంగా వస్తున్న ప్రతిస్పందన ఎంతో ఉత్సాహపూరిత వాతావరణాన్ని కల్పిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇస్తున్న రాష్ట్ర విందుకు పెద్ద సంఖ్యలో అభ్యర్థనలతో వైట్ హైస్ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ విందుకు వచ్చేందుకు పెద్ద సంఖ్యలో అమెరికన్ భారతీయులు, సినిమా స్టార్లు ఉత్సాహం చూపుతుండడంతో వైట్‌హౌస్ ఉబ్బితబ్బిబ్బవుతోంది. ఈ విషయాన్ని జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన క్వాడ్ సదస్సు సందర్భంలో బైడెన్ స్వయంగా మోదీకే చెప్పారు. వచ్చే నెలలో అధ్యక్షుడు బైడెన్ ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంలో ఆయనకు బైడెన్ స్టేట్ డిన్నర్ ఇవ్వనున్నారు. ఈ అంశాన్ని హిరోషిమాలో ప్రస్తావిస్తూ, 'మీరు నాకో కొత్త సమస్య తెచ్చిపెడుతున్నారు. మీకిచ్చే డిన్నర్‌కు ఇప్పటికే సామర్థ్యానికి మించి వినతులొస్తున్నాయి. ఈ విందులో పాల్గొనేందుకు తమకు అవకాశం కావాలంటే తమకు కావాలని అత్యంత ప్రాధాన్యం కలిగిన నేతలు, సినిమా స్టార్లు, పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నారు. నాకు



ఫోన్ చేస్తున్నవారిలో చాలామంది నాకు తెలియనివాళ్లే. మీరు తెచ్చిన ఈ సమస్యను పరిష్కరించుకోవడంలో సతమతమవుతున్నా'నని బైడెన్ మోదీకి హాస్యధోరణిలో ఫిర్యాదు చేశారు. ఇదే పరిస్థితి ఆస్ట్రేలియాలో కూడా ఉత్పన్నమైందని ఆ దేశ ప్రధాని చెప్పారు.

'ఇదెంతో మంచి విషయమని భావిస్తున్నాను. జూన్ 22న ప్రధాని ఇక్కడకు రావడంలో ఉన్న ఉత్సాహాన్ని ఇది తెలియజేస్తోం'దని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియర్ విలేకరులతో అన్నారు.

## ఇమ్రాన్‌కు తొలి ఎదురుదెబ్బ

### పార్టీకి సీనియర్ నాయకురాలు రాజీనామా



ఇమ్రాన్ ఖాన్ అరెస్టు తర్వాత పార్టీలో తొలి ఎదురుదెబ్బ ఎదురైంది. ఆయన పార్టీ పిటిఐలో సీనియర్ నాయకురాలు షిరీన్ మజారీ క్రియాశీల రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి పార్టీకి రాజీనామా చేశారు. ఇమ్రాన్ అరెస్టు తరువాత పార్టీ కార్యకర్తల దాడులను, హింసను ఆమె తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ సైనిక కార్యాలయంపై జరిగిన దాడిపై ఆమె తప్పుపట్టారు. హింసాకాండ అనంతరం ఆమెను అరెస్టు చేశారు. మే 12 నుంచి ఆమె ఇప్పటికి నాలుగుసార్లు అరెస్టయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే ఆమె తన నిర్ణయాన్ని ప్రకటించారు. 2018 నుంచి 2022 వరకు ఇమ్రాన్ మంత్రివర్గంలో ఆమె మానవ హక్కుల మంత్రిగా పనిచేశారు.

## ప్రతి నాలుగు నిమిషాలకు ఒక కోవిడ్ మృతి



మూడు సంవత్సరాలకు పైగా గ్లోబల్ కోవిడ్ ఎమర్జెన్సీ అధికారికంగా ముగిసింది. అయినప్పటికీ ఇది ఇప్పటికీ ప్రతి నాలుగు నిమిషాలకు కనీసం ఒక వ్యక్తిని చంపుతోంది. వైరస్‌ను ఎలా ఎదుర్కోవాలనే ప్రశ్నలకు తగిన సమాధానం లేదు. హాని కలిగించే వ్యక్తులు, తక్కువ టీకాలు వేసిన దేశాలను ప్రమాదంలో పడేస్తోంది. గత సంవత్సరం యుఎస్‌లో గుండె జబ్బులు, క్యాన్సర్ తర్వాత మూడో అతిపెద్ద వ్యాధిగా కోవిడ్ నిలిచింది. తప్పనిసరి టీకాలు వేయడం లేదా మూసివేసిన ప్రదేశాల్లో ముసుగు వేయడం వంటి చర్యలవసరాన్ని తెలియజేస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నెల ప్రారంభంలో కోవిడ్ ఇకపై అత్యవసర పరిస్థితిని కలిగి ఉండదని ప్రకటించడానికి ముందే, చాలా ప్రభుత్వాలు ఇప్పటికే లాక్‌డౌన్లు, మార్గదర్శకాలను సడలించాయి. మహమ్మారి మునుపటి దశలలో భారీగా ఖర్చు చేసిన తరువాత, ప్రపంచ నాయకులు ప్రయత్నాలను వెనక్కి తీసుకున్నారు. ప్రజలకు ఎక్కువ ఓపిక లేని నివారణ చర్యలు అనుసరించడానికి ఇష్టపడరు. ప్రపంచవ్యాప్తంగా కనీసం 20 మిలియన్ల మరణాలకు కారణమైన ఇన్‌ఫెక్షన్ అభివృద్ధి చెందుతూనే ఉంది.